నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 30 అక్టోబర్ 2025 14 పేజీలు
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి



## "మొంథా" తుఫానుతో
# రైతన్నకు "ముప్పు"

- ఆలస్యంగా వరి ధాన్యం ప్రారంభోత్సవాలు
- మరి తూకం వేసేదెప్పుడో?
- తుఫాన్ తో రైతన్నకు తీరని నష్టం
- సెంటర్లలలో "పేరుకుపోయిన" వరి ధాన్యం కుప్పలు
- రైతన్నల మదిలో నిరాశ "దైన్యం"
- రైతులకు ఉచిత టార్పాలిన్‌లు లేక తడుస్తున్న ధాన్యం
- పట్టించుకోని అధికారులు
- తుఫాన్ తో రైతన్నల ఆశలు అడియాశలేనా?
- తూకం వేసి ఆదుకోవాలని రైతన్నల వేడుకోలు

**సూర్య రామడుగు**

ఖరీఫ్ వరి పంట పొలాల కోతలు ప్రారంభమై సుమారు 20రోజులు గడుస్తున్న అధికారులకు ప్రజాప్రతినిధులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పట్టించుకున్న నాథుడే లేడని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు గంగాధర చొప్పదండి బోయినపల్లి కొడిమ్యాల మల్యాల మండలాలలోని అన్ని గ్రామాలలో (మిగతా 2లో)



## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి
# అధిక మొత్తంలో కేంద్ర నిధులు



- 15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
- అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్
- కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు
- ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు
- మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్ & మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, (మిగతా 2లో)




## పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా
# కరీంనగర్ కమీషనరేట్‌లో మెగా రక్తదాన శిబిరం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, బుధవారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కేంద్రం లోగల అస్త్ర కన్వెన్షన్ హాలు నందు రక్తదాన శిబిరం (బ్లడ్ డొనేషన్) కార్యక్రమం నిర్వహించినట్లు కరీంనగర్ పోలీసు



కమీషనర్ సీపీ గౌష్ ఆలం తెలిపారు. నగరంలోని ఈ కార్యక్రమంలో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21 ఇండో - చైనా సరిహద్దుల్లో (లఢక్ ) లో జరిగిన సంఘటనలో 10 మంది జవానులు మృతి చెంది నందున ప్రతీ సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన పోలీసు అమరవీరుల దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. అక్టోబర్ 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణార్థం వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజలను భగస్వామ్యులను చేస్తూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీని ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు (మిగతా 2లో)

# 'ఏఎన్ పీఆర్'తో ట్రాఫిక్‌పై నిఘా..



- నిబంధనలు పాటించని వాహనాలపై ఆటోమేటిక్ క్లిక్
- ఈ చలాన్ తో యజమానులకు జరిమానా
- 05 కీలక ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు
- జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే
- కెమెరాల ఏర్పాటుకు ముందుకువచ్చిన ఐఎంఏకు అభినందన

**సూర్య, వేములవాడ** 8లో

# అన్నదాత ఆశలు.. ఆవిరేనా..!?

- రాత మారని రైతన్న.. తప్పని అరిగోస..
- ఓవైపు అతి వృష్టి.. మరోవైపు అనా వృష్టి..
- తెగుళ్లు, దోమపోటుతో పంట నష్టం..
- మద్దతు ధర ఉన్నా.. పంట చేతికి రాని పరిస్థితి..!
- దేవుడిపైనే భారం వేసిన కష్టజీవి..



**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

దేశానికి అన్నం పెట్టేది రైతన్న.. ప్రతీ ఒక్కరి ఆకలి తీర్చేది అన్నదాత.. అలాంటి కష్ట జీవికి మాత్రం ఏదీ కలిసి రావడం లేదు.. ప్రతి ఏడాది గుంపెడాశలతో పంటల సాగు చేసే అన్నదాతల రాత మాత్రం మారడం లేదు.. ఓవైపు అతివృష్టి.. మరోవైపు అనావృష్టితో అన్నదాతలు పెట్టుకున్న ఆశలు ఆవిరి అవుతున్నాయి. ఇప్పటికే తెగుళ్లు, దోమపోటుతో పంట నష్టం చవి చూస్తున్న రైతులు.. అల్పపీడన ప్రభావం మొంథా తుఫాన్‌తో ఇకపై దేవుడిపైనే భారం (మిగతా 2లో)



# "మొంథా" తుఫాన్‌తో రైతన్నకు "ముప్పు"....

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ ఖరీఫ్ సీజన్లో సుమారు వందల హెక్టార్లలో వరి పంటను రైతన్నలు సాగు చేశారు. వరి పంట కోతలు చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాల్లోని అన్ని గ్రామాలలో 20 రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. కాగా గత వారం రోజుల నుండి మోన్తా తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చొప్పదండి నియోజకవర్గం లోని 6 మండలాల్లోని గుండి గోపాలరావుపేట రామడుగు వేదిర గంగాధర కాచిరెడ్డిపల్లి బోయిన్పల్లి తడగొండ మల్యాల తక్కలపల్లి కొడిమ్యాల పూడూరు తో పాటు పలుగ్రామాలలో అక్కడక్కడ భారీ వర్షంతో పాటు చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. దీంతో వరి పంట కోసిన రైతన్నలకు కొనుగోలు సెంటర్లలో ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందించాల్సిన టార్పాలిన్ కవర్లు లేక వరి ధాన్యం తడుస్తూనే ఉన్నాయి. కొనుగోలు సెంటర్లలో ఖాళీ స్థలం లేక ప్రధాన రహదారి వెంట వరి ధాన్యాన్ని కుప్పలుగా పోస్తున్నారు.ఇక మరో పక్క వరి పంట కోసే పొలాలు వర్షాలకు నేలపైన పడిపోవడంతో వర్షం కురిసి భూమి తేమ ఆరడం లేదు. అటు హార్వెస్టర్ల యజమానులు ఇదే అదునుగా చేసుకొని టు విల్ తో కోయాల్సిన వరి పంటను ఫోర్ వీల్ యంత్రంతో కోయడంతో ఆర్థికంగా నష్టపోవాల్సి నష్టపోతున్నారు. దీంతో రైతన్నల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. 20 రోజుల క్రితం వరి పంట కోసినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు సెంటర్లలో గత వారం క్రితం నుండే ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రస్తుతం ఇంకా కొనుగోళ్ల సెంటర్ల ప్రారంభం కొనసాగుతూనే ఉంది.. కొనుగోలు సెంటర్లు ప్రారంభించినప్పటికీ ఇప్పటికీ ఆరు మండలాలలో ఎక్కడ కూడా వరి ధాన్యమును తూకం వేసి ధాన్యాన్ని రవాణా చేసిన దాఖలాలు లేవు.. వరి ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి తూకం వేసినట్లయితే సెంటర్లలో భారీగా ధాన్యం కుప్పలు నిలువలు తగ్గిపోయేవి. వాతావరణ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తుఫాన్ ఎఫెక్ట్ ఉంటుందని రైతన్నలకు సూచిస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్పటికీ ధాన్యాన్ని మాత్రం తూకం వేసి రవాణా చేయడం లేదు.. అటు సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తడిసిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రవాణా చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో చొప్పదండి నియోజకవర్గం లోని రైతన్నలు వరి ధాన్యం ఆలస్యంగా కొనుగోళ్లపై ప్రారంభంపై మండిపడుతున్నారు. మరి ఇప్పటికైనా తుఫాన్ ప్రభావం ఉన్నందున మరి వారి ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేసి రైతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అధిక మొత్తంలో కేంద్ర నిధులు

**(మొదటి పేజీ తరువాయి)**

కోఆర్డినేషన్& మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజూరాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు.పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కరీంనగర్ కమీషనరేట్ లో మెగా రక్తదాన శిబిరం

**(మొదటి పేజీ తరువాయి)**

తమ విధులను నిర్వహించే విధానాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు పోలీసు అమరవీరులను స్మరిస్తామన్నారు. ఇందులో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం వలన అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడుతుందన్నారు. తలసీమియా బాధితులకు ఎంతో అవసరమన్నారు. సామాజిక బాధ్యతతో అందరూ రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా 160 యూనిట్లను సేకరించామని , సేకరించిన రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్ కు అందజేశామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలి పారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో, కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి లతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి లతో పాటు వివిధ పలు సంస్థల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల సమస్యల పరిష్కారానికై కాల్ సెంటర్

**- కలెక్టరేట్లో కాల్ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వరి ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోళ్ల లో ఎదురయ్యే సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత, డిఆర్డిఓ రఘువరన్, డీఎస్ఓ జితేందర్ రెడ్డి, డిఎం జితేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులు,కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నదాత ఆశలు.. ఆవిరేనా..!?

**(మొదటి పేజీ తరువాయి)**

వేశారు.. ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందన్న ఆశతో ఉన్న రైతులకు పంట చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో దిక్కు తోచని స్థితిలో పడ్డారు.

**- అప్పులు చేసి.. పెట్టుబడులు పెట్టి..**

ఆరుగాలం కష్టపడి, వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి పంటలు సాగు చేశారు. అయితే అనుకోని అతివృష్టి, అనావృష్టి వల్ల తెగుళ్లు, కీటక కాలు, దోమ పోటులతో పంట చేతికందే సమయంలో నేలపాల వుతుంది. దీంతో అన్నదాత తలలు పట్టుకొని లబోదిబోమంటూ కన్నీరు మున్నీరవుతున్నాడు. దుఃఖాన్ని దిగమింగుకుని దేవుడిపైనే భారం వేసి ముందు ఆశతో వ్యవసాయం చేస్తున్నాడు. ఎంతో మంది ఆకలి తీర్చే అన్నదాతకు ఏం శాపమో.. కానీ ఎప్పుడూ ఆశించినంత చేతికి రాక నిరాశ చెందుతూనే ఉంటున్నాడు.

**- మద్దతు ఉన్నా.. కలిసి రాని కాలం..**

అన్నదాతకు అన్ని ఉన్నప్పటికీ.. అల్లుడి నోట్లో శని.. అన్నట్లుగా ఈ ఏడాది పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధర తెలిపినప్పటికీ దిగుబడిపై వరుణుడి రూపంలో తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కొంత వర్షాలు ఎడమొఖం పట్టినప్పటికీ ఆ తర్వాత ఎడతెరిపి లేని వర్షాలతో రైతులు అదనపు పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోతున్నారు. వద్దురో నాయనా.. ఈ వర్షాలు.. అనే రీతిలో ఎడతెరిపి లేకుండా వారం పది రోజుల్లో ఏకధాటిగా కురిసిన వర్షాలు అన్నదాతలను కుంగదీశాయి.

**- వందల ఎకరాల్లో పంట నష్టం..**

ఈ ఏడాది వర్షాకాలం సీజన్ నుంచి ఇప్పటివరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అధిక వర్షాలకు వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. గత రెండు రోజుల నుండి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మొంథా తుఫాన్ తో పంటలు మరింత దెబ్బతినే అవకాశం ఉంది. ఇప్పటికే అధిక వర్షాలతో పంటలు దెబ్బ తినడంతో మళ్లీ తుఫాన్ తో మూలిగే నక్కపై తాటి పండు పడినట్లు రైతులకు పూర్తిస్థాయిలో పంటలు చేతికందే పరిస్థితి లేదు. ప్రతి ఏడాది అన్నదాత పంటలు చేతికందేవరకూ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారు.

**- పత్తి, వరి పంటలే అధికం..**

ఏడాది కాల్వ శ్రీరాంపూర్ మండలంలో రైతులు వరి పంట 20575 ఎకరాలు, పత్తి పంట 9571 ఎకరాలు, మొక్కజొన్న 426 ఎకరాలు, పసుపు పంట 80 ఎకరాలు, మిరప పంట 64 ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా వీటిలో పత్తి, వరి పంటలే అధికంగా ఉన్నాయి. మొక్కజొన్న మిర్చి పంటలపై కూడా కురుస్తున్న వానలు ప్రభావం చూపుతున్నాయి. మరో మూడు రోజులపాటు అల్పపీడనంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రతీ ఏటా ఇదే పరిస్థితి..**

గత రెండు మూడు ఏళ్లుగా వర్షాలు వరదలతో పంట లకు నష్టం వాటిల్లుతున్న వ్యవసాయ శాఖ మాత్రం నష్టపరిహారం పై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు అన్నదాతలు అధిక వర్షాలతో అపారంగా నష్టపోతు న్నారు. గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు మరో రెండు రోజులు వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో దీని ప్రభావం ప్రధానంగా పత్తి, వరి పంటలపై చూపుతుం దని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే రైతులు సుమారు 30 శాతం వరి పంటను హార్వెస్టర్ తో కోసి కొనుగోలు కేంద్రాల్లో ఆరబోశారు. మిగతా రైతులు హార్వెస్టర్ తో కోతల కోసం సిద్ధమై ఎదురు చూస్తున్నారు.

**- చేతికందే దశలో పంటలపై తీవ్ర ప్రభావం..**

ఇప్పటికే ఈ ఏడాది అధిక వానలతో వరి, పత్తి పంటలకు తెగుళ్ల సోకాయి. పత్తి పంట మొగ్గలు రాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. అక్కడక్కడ కాచిన పత్తి కాయలు పలకడంతో దూది నల్లబడి పోయింది. నివారణకు ఎన్ని పురుగు మందులను పిచికారీ చేసినా ఫలితం ఉండడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్లో ప్రస్తుతం పొట్టదశలో ఉన్న వరికి వానలతో పొట్ట కుళ్లుడు, మెడ విరుపు తెగులు, గింజకు మచ్చ రావడంతో పాటు పొట్ట లోనే కుళ్లి పోయే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. మళ్లీ తెగుళ్ల, వ్యాధుల బెడదతో వరిలో దిగుబడి తగ్గి, గింజ కూడా నాణ్యంగా ఉండదని రైతులు అంటున్నారు.

**- పత్తికి గడ్డు కాలమే..!**

ఇక మరోవైపు తెల్ల బంగారమైన పత్తికి ఈ ఏడాది గడ్డు కాలమే అని చెప్పుకోవాలి. సీజన్ మొదటి నుంచి విత్తనాల లోపం, తెగుళ్లు ఆశించడంతో ఆశించిన మేర పంట ఎదుగుదల రాలేదు. దసరా వరకే రావలసిన పత్తి పంట వానలతో చెట్ల మీదే తడిసి నల్లబడి పోతుంది. తడిసిన పత్తి వెంటనే రంగు మారుతుండడంతో మార్కెట్లో వ్యాపారులు అడిగిన ధరకు ఇవ్వాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

**- విస్తీర్ణం తగ్గింది.. ధర పెరిగింది..**

ఈసారి పత్తి విస్తీర్ణం తగ్గిన నేపథ్యంలో ధరకు మాత్రం రెక్కలు వచ్చాయి. పత్తి దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తుండగా, కొత్త పత్తి మాత్రం ఇప్పటికే జమ్మికుంట, వరంగల్ గ్రీన్ మార్కెట్లకు వస్తుంది. మొత్తంగా ఈ ఏడాది కురుస్తున్న వానలతో పత్తి పంటపై తీవ్ర ప్రభావం పడిందని రైతులు వాపోతున్నారు. పంటలు పండి, దిగుబడి వచ్చిన సమయంలో పంటలకు ధర ఉండడం లేదు. ఈ ఏడాది అన్ని పంటలకు మంచి ధరలు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర కంటే అధిక ధరలు పలుకు తాయని భావించిన రైతులకు వరుణుడి రూపంలో దెబ్బ పడింది. అధిక వానలతో పంటల దిగుబడుల్లో మార్పులు జరగడంతో ధర ఉన్నా పంట లేకుండా అయిపోయిందని రైతులు వాపోతున్నారు. గత రెండేళ్ల నుండి అన్నదాతలు ప్రకృతి విపత్తులతో తీవ్రంగా నష్ట పోతున్నా సర్కారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని అన్నదాతలు వాపోతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

# ప్రభుత్వ కళాశాల స్వాగతోత్సవ కార్యక్రమం

**- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు - కళాశాలకు చేయూతనందించిన ఎన్నారై సతీష్ దంపతులు**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ (ఫ్రెషర్స్ డే) కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారివై. శ్రీనివాస్, ఆత్మీయ అతిథులుగా దారం రేణుక సతీష్ హాజరయ్యారు. ఇంటర్మీడియట్ జిల్లావిద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకి కళాశాలకి, పేరు తీసుకురావాలని, కళాశాలకి విద్యార్థులు రెగ్యులర్గా రావాలని సమయపాలన పాటించాలని సూచించారు. కళాశాలకి ఆత్మీయ అతిథులుగా హాజరైన మండలకేంద్రానికి చెందిన ఎన్నారై ధారం రేణుక-సతీష్ దంపతులు కళాశాలకి కంప్యూటర్ ప్రింటర్ మరియు విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా దాతలకి కళాశాల ప్రిన్సిపల్ ఎం. విజయలక్ష్మి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాతలకి సన్మానం చేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి 'బాలమిత్ర' అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

**- బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్**

**- దరఖాస్తులకు చివరి తేదీ నవంబర్ 05**

**సూర్య, ఇల్లంతకుంట**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14 బాలల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 సంవత్సరాల వయసుగల విద్యార్థులకు 33 రంగాలలో ప్రతిభ కలిగిన వారికి రాష్ట్ర స్థాయి బాలమిత్ర అవార్డులు ప్రధానం చేస్తున్నట్టు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసే వివిధ రంగాలు దేశభక్తి పాటలు. భరతనాట్యం. గిటార్. కీబోర్డు ప్లేయింగ్. ఫ్లూటు. పర్వతారోహణ. యోగా. చిత్రలేఖనం. కార్టూన్స్. కవిత్వం జానపద నృత్యం. జానపద పాటలు. మిమిక్రీ .మ్యాజిక్. సైకిలింగ్. వాలీబాల్. కబడ్డీ.ఖో ఖో బ్యాట్మెంటన్. చెస్. ఫుట్బాల్. రన్నింగ్. జాతీయ సమైక్యత శిబిరం.. కరాటే. కూచిపూడి. కోలాటం. తబలా. బతుకమ్మ.j స్విమ్మింగ్. బాస్కెట్బాల్. స్కిటింగ్. .టెన్నిస్ . అర్చరి .ఈ రంగాలలో నైపుణ్యం గల విద్యార్థులకు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు ఆధారంగా మా బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్రస్థాయిలో బాలమిత్ర అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. దరఖాస్తు చివరి తేదీ 5.11.2025 రోజు సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించబడునన్నారు. నైపుణ్యం గల విద్యార్థులు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు పాటు బయోడేటా దరఖాస్తు దారిని ఫోటో జత చేసి వారి దరఖాస్తును పోస్ట్ ద్వారా వలస సుభాష్ చంద్ర బోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక, ఇంటి నెంబర్ 2-92 గ్రామము. కూరెల్ల. మండలం కోహెడ. జిల్లా సిద్దిపేట .పిన్ నెంబర్ 505473 పంపించగలరని సూచించారు. ప్రతిభగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో బుధవారం ఉదయం హెడ్ కానిస్టేబుల్ రామస్వామి పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గ్రామ శివారునా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ముడపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పల్లెపు శ్రీకాంత్, ఓనర్ పల్లెపు వెంకటేష్లను పట్టుకొని పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, ఇసుక ట్రాక్టర్తో పాటు డ్రైవర్ ఓనర్ని పోలీస్ స్టేషన్ తరలించి పిటిషన్ ఇవ్వగా కేసు నమోదు చేసి, విచారణ అనంతరం రిమాండుకి తరలించినట్లు ఒక ప్రకటనలో చందుర్తి ఎస్సై జె రమేష్ తెలిపారు.

## సర్దార్ వల్లభాయ్ జయంతికి బీజేపీ శ్రేణులు తరలిరావాలి

**- బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల కేంద్రంలో అక్టోబర్ 31వ తేదీన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ జయంతిని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా బీజేపీ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంకు వేములవాడ పట్టణం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్ళాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నం నరసయ్య, మెరుగు లక్ష్మణ్, జవ్వాజి రాజశేఖర్, సంపత్ బాలరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసిల్దార్ మారుతి రెడ్డి**

**సూర్య గంభీరావుపేట**



మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గంభీరావుపేట తహసిల్దార్ మారుతీ రెడ్డి సూచించారు. గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు మత్తడి పైనుండి వరద నీరు ప్రవహించే అవకాశం ఉన్నందున మానేరు నది పరివాహక ప్రాంత ప్రజలు రైతులు గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం తడవకుండా కుప్పలను టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచాలని వర్షం తగ్గే వరకు వరి కోతలు కోయవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదని,తమ దృష్టికి తీసుకు వస్తే పునరావాసం కల్పిస్తామని, నర్మాల-సిద్దిపేట రోడ్డు మూసి వేయడం జరిగిందని వాహనదారులు గమనించాలని తహసిల్దార్ మారుతి రెడ్డి తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పి ఎస్ ఆర్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం లోని రాజరాంపల్లి గ్రామంలో బుధవారం సంఘ ప్రశాంత్-రమ్య వివాహ వేడుకలో, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పొనుగోటి శ్రీనివాస రావు (బాపు) ఈ కార్యక్రమంలో వారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై అసభ్య సైగలు చేసిన వ్యక్తి రిమాండ్

**సూర్య, వేములవాడ**

వేములవాడ దేవస్థానం సమీపంలో తనపై అసభ్యకరమైన సైగలు చేశాడనే మహిళ పిర్యాదు మేరకు నిందితుడు వెల్దండి సదానందంను పట్టుకొని, రిమాండ్ చేసినట్లు పట్టణ సీఐ వీర ప్రసాద్ తెలిపారు. సార్వజనిక ప్రదేశాల్లో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే మహిళలు వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇలాంటి సంఘటనలపై మహిళలు ధైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు. మహిళలపై జరిగే ఆకృత్యాలపై పోలీస్ శాఖ సత్వరమే స్పందించి, నిందితులపై చర్యలు తీసుకోవడంలో ముందుంటుందని పేర్కొన్నారు.

## విశ్రాంత ఉద్యోగి మృతి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన మహమ్మద్ మౌలాన చందుర్తి మండల పరిషత్లో అటెండర్గా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులతో అధికారులతో నోటిలో నాలుకలాగా మంచిగా పేరు సంపాదిస్తూ పనిచేసుకుంటూ పదవీ విరమణ పొందిన మౌలానా బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. మౌలానా మృతి పట్ల మండల అధికారులు నాయకులు దిగ్భంతి వ్యక్తం చేశారు. మౌలానా మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రములో మునిగి పోయారు.

## మొంథా తుఫాన్ ప్రభావంతో... వరి రైతులు ఆందోళన...

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో పలు గ్రామాల్లో మొంథా తుఫాను ప్రభావంతో ఐకెపి సెంటర్లో ఉన్న వారి ధాన్యం తడిసి ముద్దయింది.వరి పంట అధిక విస్తీర్ణంలో సాగు చేయడం జరిగింది. తుఫాను కారణంగా వరి పంట నేలకొరిగి రైతులను ఆందోళన గురిచేస్తుంది. ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నలు చేతికి వచ్చిన పత్తి పంట తడిసి ముద్ద అవ్వడ ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశలో చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

## మొంథా తుఫాన్తో రైతన్న అరిగోస

**- కల్లాల్లో తడిసిన ధాన్యం**

**- ధాన్యన్ని కాపాడు కోవడానికి రైతన్న అవస్థలు**

**సూర్య గంభీరావుపేట**



మొంథా తుఫాన్ కారణంగా మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులను నిలువునా ముంచింది. వర్షం కారణంగా కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యాన్ని కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లు కప్పుతూ రైతన్నలు పడరాని పాట్లు పడుతున్నారు. కోతకు వచ్చిన పంట అక్కడక్కడ నేలకొరిగింది. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట పకృతి వైపరితం కారణంగా నీటి పాలు కావడంతో రైతులకు కోలుకోలేని విధంగా నష్టాన్ని కలిగించింది. చేతికి వచ్చిన పంట తడిసిపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

**సూర్య గంభీరావుపేట**



అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని బుధవారం గంభీరావుపేట పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు కరీంనగర్ నుండి కామారెడ్డికి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా గంభీరావుపేట మండలం రాజేశ్వరరావు నగర్ కాలనీ వద్ద ఇసుక అక్రమ రవాణా అవుతుండడంతో పెట్రోలింగ్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇసుక లారీని సీజ్ చేసి, డ్రైవర్ పై కేసు నమోదు చేశామని ఏఎస్ఐ గూడ దేవేందర్ రెడ్డి తెలిపారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

గురువారం 30 అక్టోబర్ 2025




# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా నాయకుడు అరెస్ట్

## - జగిత్యాల, అదిలాబాద్, నిర్మల్ జిల్లాలలో చోరీలు - డీఎస్పీ రఘు చందర్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలోని ధరూర్ గ్రామంలో నాలుగు ఇండ్లలో జరిగిన దొంగతనాలు, మెట్పల్లి వైన్ షాప్ దగ్గర దొంగతనాలు చేసిన ప్రధాన నిందితుడు మహారాష్ట్రలోని హింగోలి జిల్లాకు చెందిన మర్కులే అనిల్ ను అరెస్టు చేసినట్లు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రఘు చందర్ దోపిడి దొంగ అనిల్ అరెస్టును చూపించారు. నిందితుడు నుండి ఒక జత బంగారు చెవి కమ్మలు, నాలుగు గోల్డ్ రింగ్స్, రెండు బంగారు గొలుసులు, ఆరు జతల సిల్వర్ పట్టీ





లు,రెండు సిల్వర్ బ్రస్లెట్స్, మొత్తం 24.5 గ్రాములు బంగారం, 19వేల రూపాయల నగదు, ఒక స్విఫ్ట్ డిజైర్ కారు, మొబైల్ ఫోన్, మూడు ఫేస్ మాస్కులు, హ్యాండ్ గ్లోవ్స్, స్క్రూ డ్రైవర్, స్వాధీన పరుచుకున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. అక్టోబర్ 13న జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధరూర్‌లో జరిగిన దొంగతనాలను బాధితుల ఫిర్యాదు మేరకు సవాల్‌గా తీసుకున్న జగిత్యాల సబ్ డివిజన్ పోలీసులు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీసు బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం వేట ప్రారంభించారు. జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్, మెట్పల్లి ఎస్సై కిరణ్ కుమార్, బీర్పూర్ ఎస్సై రాజు, ఎఎస్ఐ ఎం.సత్తయ్య, కానిస్టేబుల్ M.శ్రీనివాస్, A.మోహన్, S.రమేష్, N.శ్రీనివాస్, S.కిరణ్, S.విశాల్, ప్రణయ్, ఆంజనేయులు, సత్యనారాయణ, సాంకేతిక పరిజ్ఞాన నిపుణులైన మల్లేష్, మహేష్, రాజశేఖర్‌లతో స్పెషల్‌గా మూడు టీమ్ ఏర్పాటుచేసి నిందితులకు గురించి గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో కొద్దిరోజుల క్రితం ముగ్గురు నిందితులను పట్టుకొని బంగారు ఆభరణాలు రికవరీ చేయడం జరిగింది, నిందితులను జైలుకు పంపడం జరిగినది. ఈ కేసులో పరారీలో ఉన్న మార్కులే అనిల్‌ను పట్టుకోవడం కోసం రూరల్ ఎస్సై ఎన్ సధాకర్‌తో పాటు M.శ్రీనివాస్, A.మోహన్, ఎం.డి. ఉమర్, మహేందర్, N శ్రీనివాస్ మరొక టీంను ఏర్పాటు చేయగా వెతికే క్రమంలో బుధవారం చలిగల్ శివారులో నమ్మదగిన సమాచారం మేరకు అతన్ని పట్టుకొని నిందితుడి వద్ద నుండి వెండి, బంగారు ఆభరణాలు రికవరీ చేయడం జరిగిందని డి.ఎస్.పి తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన డిపివో

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గ్రూప్-1 నియామకాలలో భాగంగా జగిత్యాల జిల్లాకు కేటాయించిన డిపివో వై. రేవంత్ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.ఈ నేపథ్యంలో నూతన డిపివోగా ఉద్యోగం సాధించినందుకు అభినందించారు. ఈ సందర్బంగా నూతన డిపివోకు అంకితభావంతో విధులు పట్ల బాధ్యతలు నిర్వర్తించాలని ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన ప్రజలకు కలెక్టర్ ఆదేశాల మేరకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపివో మదన్ మోహన్ పాల్గొన్నారు.

## తుఫాన్ తీవ్రత దృష్ట్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై నరేష్ కుమార్**

**సూర్య మల్యాల**



మొంథా తుఫాన్ నేపథ్యంలో 2రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున చెరువులు మత్తడి వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు. రోడు పైన వెళ్లినప్పుడు గుంతలు గమనించాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఎస్సై ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా కేంద్రంలో భారత్ మేర యువ భారత్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**సూర్య,రాయికల్**



కేంద్ర యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ అధీనంలో జగిత్యాల జిల్లాలో మై భారత్ మేర యువ భారత్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు సామజిక కార్యకర్త మోతె అంజయ్య వినతి పత్రం అందజేసారు.2016లో కొత్త జిల్లా ఏర్పడినప్పటికీ మై భారత్ మేర యువ భారత్ కేంద్రం, ఉమ్మడి జిల్లా కేంద్రంలోనే ఉందన్నారు.జిల్లాలో ఇట్టి కేంద్రం ఏర్పడితే యువజన సంఘాల నిర్మాణం, పటిష్ట,యువతకు నైపుణ్యాభివృద్ధితో పాటు సన్మార్గ మార్గంలో తీసు కపోవడానికి దోహదపదూతదన్నారు.

## ఓదార్చే మాటలకన్నా సహాయం చేసే చేతులే మిన్న

**సూర్య, గొల్లపల్లి**



ఓదార్చే మాటలకన్నా సహాయం చేసే చేతులే మిన్న అని పలువురు అర్జీపి సేవ సమితి నీ అభినందించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం & గంగాదేవిపల్లి గ్రామానికి చెందిన తాడూరి (వడ్ల) రాజయ్య తల్లి అయినటువంటి తాడూరి కాంతవ్వచాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మరణించంగా ఆరూజీపి సేవా సమితి ద్వారా అతని ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున రూపాయలు 25000 అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు కల్పించాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**



వరి కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు కల్పించాలని తాసిల్దార్ వరప్రసాద్ సూచించారు. బుధవారం మండలంలోని గోదురు వరి ధాన్యం కొనుగోలు కేంద్ర స్థలాన్ని ఆయన పరిశీలించారు.వరి కోతలు ప్రారంభించిన సందర్భంగా రైతులు వరి ధాన్యం అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద స్థలాన్ని చదును చేసి విద్యుత్ నీటి వసతిని కల్పించాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, సింగిల్ విండో సీఈవో సంపత్, ఫారెస్ట్ బిట్ అధికారి మధు, సిబ్బంది హరీష్, కిషోర్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య మేడిపల్లి/ భీమారం**



ఉమ్మడి మేడిపల్లి భీమారం మండలాలలోని పోరుమళ్ళ, కాచారం, ఓడ్యాడ్, గోవిందారం, వల్లంపల్లి గ్రామాలలో ఐకెపి, ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజు మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజారెడ్డిలు, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవి వినోద్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి వరి ధాన్యం వారికి అమ్మి మోసపోవద్దని, రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకోవాలని కోరారు.ప్రభుత్వం వరి ధాన్యం, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల తహసిల్దార్ మునీందర్, వ్యవసాయ అధికారి మహమ్మద్ సాజీద్ అలీ, ఫ్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మహిళ సమాఖ్యలకు రుణాలు మంజూరు చేయాలి

**- మంత్రి శ్రీధర్ బాబుకు షాకీర్ వినతి**

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని 12వ వార్డులో ఏర్పాటైన శ్రీధర్ బాబు మహిళా సమాఖ్య, సోనియాగాంధీ మహిళా సమాఖ్య, ఇందిరా గాంధీ సమాఖ్యల మహిళల అభివృద్ధి కోసం రుణాలు మంజూరు చేయాలని. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహ్మద్ షాకీర్ సిద్ధికి బుధవారం మంత్రి శ్రీధర్ బాబును కోరారు. హైదరాబాదులోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రుణాలు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు మంత్రి సానుకూలంగా స్పందించి రుణాలు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు షాకీర్ తెలిపారు.

## రైతుల ఆశలపై ప్రకృతి కన్నెర్ర

**సూర్య ఎండపల్లి**



మొంతా తుఫాన్ ప్రభావంతో, మండలంలో ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రైతన్న ఆశలు ఆవిరై పోయాయి. రైతుల ఆశలపై ప్రకృతి కన్నెర్ర జెసింది. చేతి కొచ్చే పంటలూ వరి పత్తి మొక్క జొన్న మిర్చి సాగు చేస్తున్న రైతులు కళ్ళముందే ఆవిరైపోతుంటే రైతులు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాక లబోదిబోమంటున్నారు. ఉదయం నుండి కురుస్తున్న వర్షాలకు మరికొద్ది రోజుల్లో పంట చేతికి వస్తున్న తరుణంలో వర్షాలు రైతులు శాపంగా మారాయి. అకాల వర్షంతో నష్టపోతున్న రైతులనూ ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## బస్టాండ్ లేక ప్రయాణికుల ఇక్కట్లు

**సూర్య ఎండపల్లి**



మండలంలోనీ రాజారాంపల్లి అత్యంత పేరొందిన మూడు జిల్లాల పరిధిలో ప్రజలు నాణ్యమైన కూరగాయలు, మేకలు గొర్రెలకు పేరొందిన సంతగా ప్రసిద్ధి పొందిన ఈ గ్రామం,ముఖ్య కూడలి వద్ద గ్రామంలో బస్టాండ్ లేక దుకాణ సముదాయాల వద్ద బస్సుల కోసం ప్రయాణికులు నిరీక్షిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ గ్రామం నుండి జగిత్యాల పెద్దపల్లి ధర్మారం లక్షెట్టిపేట మంచిర్యాల కరీంనగర్ వైపుకు రోజుకు వందల సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణం సాగిస్తుంటారు. బస్టాండు లేకపోవడం, కనీస అవసరాలైన మూత్రశాలలు, తాగునీటి వసతి లేకపోవడంతో గంటల కొద్ది చెట్ల కింద నిరీక్షిస్తూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలోనే భక్తులు అత్యంత నమ్మదగిన కొలిచిన వారికి కొంగు బంగారంగా సమ్మక్కగా పేరుగాంచిన రాజారాం పల్లి జాతరకు పెద్దపల్లి జగిత్యాల కరీంనగర్,మంచిర్యాల జిల్లాల నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఈ గ్రామానికి ప్రయాణిస్తారు. వచ్చే జాతర నాటికైనా గ్రామంలో బస్టాండ్ ను నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు, గ్రామస్తులు కోరుతున్నారు.

### ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలకు

# రొంపికుంట జూనియర్ పంచాయతీ కార్యదర్శి బర్తరఫ్

### - అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో ఎటువంటి అక్రమాలు జరగకూడదని, అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతిని విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. వారధి సొసైటీ అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా పనిచేస్తున్న ఈ అధికారి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తు న్నట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపిన కలెక్టర్, ఆరోపణలు నిజమని తేలడంతో వెంటనే సేవలను రద్దు చేశారు. ఇంది రమ్మ ఇండ్ల పథకం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. పేదలకు గృహాలు కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకాన్ని చెరిపే విధంగా ఎవరు అక్రమాలకు పాల్పడిన క్షమించబోమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి చర్యల ద్వారా ప్రభుత్వం పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తుందని అధికారులు తెలిపారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు వెంటనే ప్రారంభించాలని బిజెపి కాల్వ శ్రీరాంపూర్ మండల దళిత మోర్చా మాజీ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన వరి ధాన్యం మొలకెత్తి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని తూకం వేయాలని కోరారు.

## ఐపిపిబి ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్‌లో 45 రోజుల ఇంటర్న్ షిప్ పూర్తి చేసిన పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళశాలకు చెందిన పదిమంది విద్యార్థులకు సర్టిఫికెట్లను బుధవారం ఐపిపిబి సీనియర్ మేనేజర్ రాజేష్, మోహన్ లు గాయత్రి విద్య సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ సేవలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, ఫైనాన్షియల్ ఇంక్లూషన్, కస్టమర్ సర్వీస్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులుగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్న్ షిప్ పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులు పోస్ట్ ఆఫీస్ అధికారులు పాల్గొన్నారు.

## రత్నాపూర్‌లో నేడు పౌర హక్కుల దినోత్సవం

### - తహసీల్దార్ సుమన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని మండల తహసీల్దార్ పర్నంది సుమన్ తెలిపారు. ఉదయం 10.00 గంటలకు అంబేద్కర్ భవనం దగ్గర పౌర హక్కుల దినోత్సవం జరుపబడును. కావున అందరూ హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు.

## రైస్ మిల్లులో పేలిన బాయిలర్...

### - ఇద్దరికీ తీవ్ర గాయాలు - భారీగా ఆస్తి నష్టం

**సూర్య- సుల్తానాబాద్**



మండలంలోని కాట్నపల్లి శివారులోని రైస్ మిల్లులో ప్రమాద వశాత్తు బాయిలర్ పేలి ఇద్దరికీ తీవ్ర గాయాలు అయిన ఘటన సుల్తానాబాద్ లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో గల కనకదుర్గ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో బుధవారం తెల్లవారుజామున ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. కళ్ళు మూసి తెరిచేలోపు బాయిలర్ పేలి భారీ నష్టం వాటిల్లింది. ఇద్దరు కార్మికులు కుమార్, రామస్వామి లు తీవ్రంగా గాయపడ్డారు. యజమాన్యం హుటాహుటిన వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో రెండు గోదాములతో పాటు మిషనర్స్, వరి ధాన్యం, బియ్యం దెబ్బతిని దాదాపుగా రెండు కోట్ల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని యజమాని మోరపల్లి తిరుపతి రెడ్డి తెలిపారు. పోలీసులు, రెవెన్యూ, అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు.

## నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకుల ఎంపిక ఇంటర్వ్యూ

### - ఆర్జీ-3 పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం


**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ 2025-26వ ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, డిటిపి (కంప్యూటర్), స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా పనిచేయడానికి ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకున్న మహిళా అభ్యర్థులకు గురువారం సెంటినరీ కాలనీ లోని సేవా భవన్ నందు ఇంటర్వ్యూ నిర్వహించబడునని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, విద్యార్హ ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకొని గురువారం ఉదయం 10 గంటలకు సేవా భవన్ నందు హాజరు కావాలని తెలిపారు.

## అభివృద్ధికి అడుగులు. 62.23 కోట్ల మంజూరు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పురపాలికలు నగరపాలికలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని లక్ష్యంతో 2780 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 62.23 కోట్లు మంజూరు అయినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఈ నిధులతో మున్సిపల్ పరిధిలో 8 ప్యాకేజీల ద్వారా పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. ఎన్నికల సమయంలో పట్టణ అభివృద్ధిపై ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ నిధుల ద్వారా పట్టణంలో రహదారులు, వంతెనలు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వారసత్వ సంపదల పరిరక్షణ, హరిత అభివృద్ధి, పార్కులు, బహిరంగ జిమ్, మురుగునీరు, పట్టణ ప్రణాళికలోని వివిధ పనుల కోసం ఈ నిధులను వినియోగించనున్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - మండల వ్యవసాయాధికారి అలివేణి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మొంథా తుఫాన్ ప్రభావం వలన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి అలివేణి అన్నారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు పంట కోతను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని, వరద నీటిని ఎప్పటిక ప్పుడు పొలాల్లో నిల్వ ఉండకుండా బయటికి పోయే విధంగా చూసుకోవాలని తెలిపారు. పడిపోయిన వరిని పొలాల్లో నిలువుగా కట్టలు కట్టి పెట్టినచో వర్ష ప్రభావం నుండి పంటను కాపాడుకోవచ్చని తెలియజేశారు.

## పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య ధర్మారం**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని డాక్టర్లు అనిత, మల్లేష్‌లు అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.విద్యార్థుల ఆహారపు అలవాట్లను అడిగి తెలుకున్నారు. విద్యార్థులు తీసుకునే ఆహారంలో పాలు, పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు.జెంక్ ఫుడ్ మానేయాలని అన్నారు. అలాగే చిన్న పిల్లలు సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించుట వలన వారికి కంటి చూపు సమస్యలు వచ్చే ప్రమాదముందని కావున విద్యార్థులు తక్కువగా ఉపయోగించటం మంచిదని అన్నారు. ఈ సందర్భంగా బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి బి విటమిన్ మాత్రలు అందించారు. రక్తహీనత గల విద్యార్థులకు బ్లడ్ టెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, రాష్ట్రీయ బాల స్వాస్థ్య డాక్టర్లు అనిత, మల్లేష్,ఏ.ఎన్.ఏం సఫియా, ఫర్మాసిస్ట్ మమత సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు సిరిపురం సునిల్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్, విద్యావాలంటీర్లు అరుణశ్రీ, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బేగంపేట ఐకెపి విద్యుత్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం

### - విద్యుత్ శాఖ ఏఈ మహేందర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేటలోని నూతన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విద్యుత్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ రామగిరి ఏఈ మహేందర్ రెడ్డి తెలిపారు. ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం ఐకెపి ని సందర్శించారు. నూతన ఐకెపి కేంద్రంలో ఆరు 11 కెవి స్తంభాలు, ఆరు ఎల్టీ స్తంభాలతో విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల విద్యుత్ శాఖ అధికారులతో పాటు స్థానిక విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వరి కోతలు మొదలు పెట్టని రైతులు మూడు రోజులు వాయిదా వేసుకోవాలి**

**- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చూసుకోవాలి**

**- ప్రాజెక్టులు, పరిసర ప్రాంతాల్లో అధికారులు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి**

**- ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య, వేములవాడ**



తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఈఈ పీఆర్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఎగువ మానేరు, మధ్య మానేరు, మూల వాగు మానేరు వాగు తదితర పరిసర ప్రాంతాల్లోకి రైతులు, ప్రజలు వెళ్లకుండా నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టాన్ని అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ పరిధిలోని కాజ్వేలు, కల్వర్టల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే తమ సిబ్బందితో వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. బ్రిడ్జిలు, రహదారులు ఏమైనా దెబ్బతింటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కావాల్సిన మరమ్మతులు చేయాలని సూచించారు.రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల బాధ్యులు ఆయా శాఖల అధికారులు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంకా వరి కోతలు మొదలు పెట్టిన రైతులు మరో మూడు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు. ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా చూడాలని, ఏమైనా నష్టం జరిగితే జిల్లా అధికారులు దృష్టికీ తీసుకురావాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయని ఎంపీడీవోలు, ఎంపీలు పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని, నీరు నిలవకుండా నిల్వ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**-కంట్రోల్ రూం అందుబాటులో...**

కంట్రోల్ రూం అందుబాటులో ఉంటుంది. వర్షం, వరద ప్రభావిత ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 93986 84240 ఉందని. వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విద్యార్థుల ఆత్మహత్యలు

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్ రూరల్**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగంపై ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం వల్లనే రాష్ట్రంలో గురుకులాల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో ఇటీవల వంగర గురుకుల పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడిన శ్రీ వర్షిత కుటుంబాన్ని ఆయన సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత విషయంలో న్యాయం జరిగే వరకు బిజెపి అండగా ఉంటుందని అన్నారు. వంగర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న శ్రీ వర్షిత ఆత్మహత్య విషయంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పూరిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాలను తీర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఫుడ్ పాయిజన్‌లు శర మామూలుగా మారిపోయాయని అన్నారు. విద్యాశాఖను చూస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ పాఠశాలను చక్కదిద్దాలనే ఆలోచన లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, సర్కార్ బడులు, రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాముల కొమురయ్య, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల ప్రధాన కార్యదర్శులు మోడెపు వినయ్, కొండాల్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య రెడ్డి, బండారి లావణ్య, మధు, గంగిశెట్టి ప్రభాకర్, వరదేశ్వర్, కుమార్, రాజిరెడ్డి, బాల్ రెడ్డి, గాలయ్య, శ్రీనివాస్, పంజాల రాజేష్ పాల్గొన్నారు.



# మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుని పరామర్శించిన సర్ధార్ రవీందర్ సింగ్

**సూర్య, కరీంనగర్**

తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని సర్దార్ రవీందర్ సింగ్ పేర్కొన్నారు. బుధవారం తన్నీరు హరీష్ రావు ఇంటి వద్ద ఉన్న కీ..శే.. తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి కరీంనగర్ జిల్లా మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన్నీరు సత్యనారాయణ మృతి చెందడం కుటుంబానికి ఎంతో లోటు అని అన్నారు. అనంతరం తన్నీరు సత్యనారాయణకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమానికి న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి , విద్యార్థి జెఏసి నాయకులు సూర రాము యాదవ్, కరీంనగర్ జిల్లా ఫిల్టర్ బెడ్ యూనియన్ అధ్యక్షులు సాయి ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి నృత్య పోటీలలో పారమిత పాఠశాల విద్యార్థిని ప్రతిభ

**సూర్య, కరీంనగర్**



స్థానిక పారమిత ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న చంద్రగిరి సస్య "సన్ షైన్ కల్చరల్ అకాడమీ" కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి "సోలో వైస్టర్న్" నృత్య పోటీలలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు.ఇటీవల కరీంనగర్ కళాభారతిలో "సన్ షైన్ కల్చరల్ అకాడమి కరీంనగర్" వారి ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి "సోలో వెస్టర్న్" నృత్య పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 60 బృందాలు పాల్గొనగా పారమిత ఉన్నత పాఠశాలలో 8 వతరగతి చదువుతన్న విద్యార్థిని చంద్రగిరి సస్య తమ అధ్బుత ప్రదర్శనతో మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నది. ఈ సందర్భంగా అద్భుత ప్రదర్శనచే తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్న చంద్రగిరి సస్యను పారమిత పాఠశాలల అధినేత డా. ఇ.ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, వి.యు.యం ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజి, ప్రశాంత్, సమన్వయకర్త శ్రీనాథ్, డ్యాన్స్ మాస్టర్ భీష్మరాజ్‌లు అభినంధించారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహాశీల్దార్ సూచన**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తహాశీల్దార్ కె. సురేఖ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం తుఫాన్ ప్రభావం కొనసాగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. రైతులు పంటలను రక్షించుకునే చర్యలు తీసుకోవాలని, విద్యుత్ తీగల దగ్గరగా వెళ్లకూడదని హెచ్చరించారు. వర్షాల సమయంలో పిల్లలను బయటకు పంపకూడదని, వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని, అత్యవసర పరిస్థితుల్లో మండల కార్యాలయాన్ని సంప్రదించాలని తహాశీల్దార్ తెలిపారు.

## విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

**- ఎస్ఐ తిరుపతి**

**సూర్య, వీణవంక**



విద్యార్థులు చెడును విడనాడి సత్ప్రవర్థనతో మెలగాలని ఎస్ఐ ఆవుల తిరుపతి అన్నారు. వీణవంక మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ముందస్తుగా స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు జాతీయ భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ అనే అంశం పై స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్య సాధన కృషి చేయాలని సూచించారు. అంతే కాకుండా విద్యార్థులు విద్యార్థి దశలో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా, మంచి ప్రవర్తనతో ముందుకు సాగుతూ గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. దీనికి వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, ఎస్ఐ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు భాస్కర్ తో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిలో పలువురు జీఎంలకు బదిలీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పలువురు జీఎంలను బదిలీ చేస్తూ యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ ను సత్తుపల్లి జీఎం గా, జీఎం దేవేందర్ ను కొత్తగూడెం జీఎం ప్రాజెక్టు ప్లానింగ్ కు, కే సాయిబాబా ను సేఫ్టీ జీఎంగా,ఆర్జీ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకట రమణా శర్మ ను కొత్తగూడెం ఆర్ అండ్ డి జీఎంగా, మణుగూరు పీకే ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వీరభద్రరావును బెల్లంపల్లి క్వాలిటీ జీఎంగా, మందమర్రి ఎస్ ఓ టు జి ఎం ఆర్. విజయప్రసాద్ హెచ్.ఆర్.డి జీఎంగా బదిలీ చేశారు.

# "ఆఖరి మజిలీకి" అన్నీ తానై...

## - ఆశ్రమ నిర్వాహకుడే "అంతిమ సంస్కారాలు" - అనాధ వృద్ధులకు కన్న కొడుకులా చితికి నిప్పు
## - నాలుగేళ్లలో పది అనాధ వృద్ధులకు అంతిమ సంస్కారం
## - అంతిమ సంస్కారాలను ఘనంగా నిర్వహిస్తున్న "స్పందన" వృద్ధాశ్రమ చైర్మన్ శ్రీనివాస్

**సూర్య, రామడుగు**

ప్రస్తుతం నేటి సమాజంలోఆస్తికోసం కన్న కొడుకులే తల్లిదండ్రులను చేరదీయకుండా ఇళ్ల నుండి బయటకు పంపిస్తున్న ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కన్న కొడుకు కాకున్న కన్న కొడుకు కూతుర్ల కంటే ఎక్కువ వృద్ధులను చేరదీసివారి ఆలనా పాలనా చూస్తూఅదే వృద్ధాశ్రమంలో మృతి చెందిన వృద్ధులకు ఆఖరి మజిలీకి అంతిమ సంస్కారాల చితికి నిప్పు పెట్టి శభాష్ అనిపించుకుంటున్నారు శ్రీనివాస్. ఇక వివరాలలోకి వెళితే కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన మంచి కట్ల శ్రీనివాస్ రామడుగు మండలం వెలిచాల గ్రామంలో స్పందన వృద్ధాశ్రమం మంచి కట్ల శ్రీనివాస్ గత నాలుగేళ్ల నుండి నిర్వహిస్తున్నారు. కాగా బుధవారం వృద్ధాశ్రమంలో ఉంటున్న కామారపు రాధమ్మ అనే



వృద్ధురాలు మృతి చెందింది. దీంతో మృతి చెందిన రాధమ్మ నా అనే వారు ఎవరూ లేకపోవడంతో స్పందన వృద్ధాశ్రమ నిర్వాహకుడు మంచి కట్ల శ్రీనివాస్ చితికి నిప్పు పెట్టి అంతిమ సంస్కారాలను పూర్తి చేశారు. గత నాలుగేళ్ల క్రితం శ్రీనివాస్ వెలిచాల గ్రామంలో వృద్ధుల కోసం వృద్ధాశ్రమాన్ని తన సొంత ఖర్చులతోఏర్పాటు చేశారు. కాగా ఈ నాలుగేళ్ల నుండి వృద్ధాశ్రమంలో 30 మందిని నా అనేవారు లేని వృద్ధులను కొందరిని కన్న కొడుకులు ఉన్నప్పటికీ చేరదీసే వారు లేకపోవడంతో అలాంటి వృద్ధులను కూడా తన ఆశ్రమంలో చేర్పించుకొని వారి ఆలనా పాలన చూస్తున్నారు. రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందినదుర్గమ్మ అనే వృద్ధురాలు గత ఏడాది నవంబర్ 27నమృతి చెందింది. ఈ వృద్ధురాలికి ముగ్గురు కూతుర్లు ఉన్నప్పటికీ చితికినిప్పు పెట్టడానికి ఎవరు రాకపోవడంతో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ తలకొరివి పెట్టాడు. ఈ నాలుగేళ్ల కాలంలో పదిమంది వృద్ధులు మృతి చెందగా వీరందరికీ ఆఖరి మజిలీకి వారి చితికి నిప్పు పెట్టి అంతిమ సంస్కారాలను పూర్తి చేశారు. ప్రస్తుత సమాజంలో కన్న కొడుకులు కుమార్తెలు తల్లిదండ్రులను ఛీ....కొడుతున్న తరుణంలో మరి ఏ సంబంధం లేని శ్రీనివాస్ వృద్ధులను చేరదీసి 30 మంది వృద్ధుల అలనా పాలన చూస్తూ అంతిమ సంస్కారాలను ఆయనే చేస్తున్నందుకు ఇటువంటి వారిని మన సమాజం కూడా అభినందించాల్సిందే.

## తుఫాను కారణంగా మార్కెట్‌కు సెలవులు

**సూర్య, జమ్మికుంట**

మొంథా తుఫాను కారణంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు మూడు రోజులపాటు సెలవులు ప్రకటించారు తుఫానుతో అధిక వర్షాల కారణంగా అర్హిదారులు వ్యాపారుల కోరిక మేరకు బుధ గురు శుక్రవారాలలో సెలవులు ప్రకటించారు శని, ఆదివారం సాధారణ సెలవులు కాలా తిరిగి నవంబర్ 3వ తేదీ సోమవారం మార్కెట్ పునప్రారంభమవుతుందని కార్యదర్శి ఆర్ మల్లేశం తెలిపారు.



## CHANGE OF NAME

I PUPPALA HARSHITHA D/O SATHISH H.NO 4-31, PATHAGUDOOR (V) ENDAPALLY (M) JAGTIAL (D) HAVE CHANGED MY NAME AS PUPPALA ADVAITHA D/O SATHISH

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



## బీసీ కార్పొరేషన్ను పునరుద్ధరించాలి

**- బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్**

**సూర్య, కరీంనగర్**



ప్రభుత్వాన్ని బీసీ కార్పొరేషన్ను పునరుద్దరించాలని బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కోరారు. గత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ను బీసీ సంక్షేమ శాఖలో విలీనం చేయడంతో, ఆ శాఖలో పనిచేసిన ఉద్యోగులు రిటైర్ అయ్యారని తెలిపారు. బీసీ శాఖలో అర్హత కలిగిన జూనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు ఇచ్చి, వారికి ప్రత్యేక శిక్షణ అందించి బీసీ కార్పొరేషన్ విధుల్లో నియమించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా బీసీ కార్పొరేషన్‌ను తిరిగి ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఉద్యోగుల అంకితభావమే శాఖ ప్రతిష్ఠకు పునాది

**- రాష్ట్ర ఆడిట్ సంచాలకులు మార్తినేని వెంకటేశ్వరరావు**

**సూర్య, కరీంనగర్**



రాష్ట్ర ఆడిట్ సంచాలకులు మార్తినేని వెంకటేశ్వరరావు కరీంనగర్ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది.సంచాలకులు మాట్లాడుతూ ఉద్యోగుల అంకితభావం, క్రమశిక్షణ, కమిట్‌మెంట్‌తో శాఖ ప్రతిష్ఠ పెరుగుతుందని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ (వరంగల్) జనరల్ పోరిక రాము, జిల్లా స్టేట్ ఆడిట్ డిప్యూటీ డైరెక్టర్ రాజ్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ రంజిత చికిలే, డిప్యూటీ డైరెక్టర్ వేణు మాధవరెడ్డి, సుచేత, జోయల్, త్రినాద్, దత్తు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, ఆడిట్ ఉద్యోగులు ముప్పిడి కిరణ్‌కుమార్, రాజేష్ భరద్వాజ్, ఏ.వి. రాజేశ్వరరావు, రామస్వామి, అల్లే శ్రీనివాస్, పవన్, వంశీ, లక్ష్మీకాంతయ్య,కృష్ణమోహన్,శంకర్ పాల్గొన్నారు.

## రైలు నుండి పడి వ్యక్తి మృతి

**సూర్య, జమ్మికుంట**



ఉప్పల్-జమ్మికుంట రైల్వే స్టేషన్ల మధ్య భీంపల్లి గ్రామ సమీపంలో రైలు పట్టాల ప్రక్కన సిమెంట్ కాలువలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్థానికులు గుర్తించారు.మృతునికి సుమారు 30-35 సంవత్సరాలు ఏదో రైలు బండి నుండి క్రింద పడగ చనిపోయి ఉంటాడు. మృతుడు నవీ బ్లూ ఫుల్ టీ షర్ట్, నవీ బ్లూ లోయర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు మృతుని వద్ద ఆర్టీసీ బస్సు టికెట్ గుడివాడ నుండి విజయవాడ వరకు ఉంది. అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు గాని వస్తువులు గాని లేవు. శవాన్ని ప్రభుత్వ హాస్పిటల్ జమ్మికుంట మార్చరీలో భద్రపరిచారు. రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి కేసును దర్యాప్తు చేస్తున్నాడు వివరాలు తెలిసినవారు ఫోన్ నెంబర్ 9949304574, 8712658604కి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ క్రాంతి కుమార్**

**సూర్య, ఇల్లందకుంట**



భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ఎస్ఐ క్రాంతి కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోంథా తుపాన్ దృష్ట్యా భారీ వర్షాలు కురుసే ప్రమాదము ఉంది కాబట్టి అత్యవసరమైతేనే బయటకు రావాలని సాధ్యమై నంత వరకు ఇంట్లోనే ఉండాలని సూచించారు. వర్షం కారణంగా పాత బడిన గోడలు ఇంటి వద్ద ఉండకుండా పునరావాస కేంద్రాల్లో ఉండాలన్నా రు. ఇంటి సమీపంలో ఎలాంటి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నా రు. నీరు నిల్వ ఉండడం ద్వారా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంద న్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను బయటికి రాకుండా చూసుకోవాలన్నా రు. వర్షం పడుతున్నప్పుడు చెట్ల కింద ఉండకుండా జాగ్రత్త పడాలన్నారు. రైతులు వర్షం పడుతున్నప్పుడు బావుల దగ్గర కరెంట్ పనులు చేయకూడ దని, కరెంట్‌కి సంబంధించిన ఐరన్ లాంటి వస్తువులను తాకవద్దన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు జాగ్రత్తగా వుండాలన్నారు.

## వరి ధాన్యం... వర్షార్పణం...

**- కోసిన పంట మార్కెట్ యార్డుల్లో... చేతికొచ్చే పంట నేలపాలు...**

**- మొంథా తుఫానుతో.... అన్నదాతకు తీరని నష్టం**

**సూర్య, గంగాధర**



అరుగాలం కష్టపడి పండించిన ధాన్యం మొంథా తుఫానుతో అన్నదాతకు తీరని నష్టాన్ని తెచ్చిపెట్టింది.మార్కెట్ యార్డుల్లో పోసిన ధాన్యం వర్షార్పణం అయింది. కోసిన పంట మార్కెట్ యార్డుల్లో నీటిపాలవగా...చేతికి వచ్చిన పంట లేరా పాలయింది....రైతులకు వరిపం ట లాభాదాయకంగా ఆశిస్తూ అధిక పెట్టుబడులు పెట్టి కష్టపడి పండిం చిన రైతన్నకు అష్ట కష్టాలు ఎదురవుతున్నాయి పంటలు వేసే మొదలుకొని కోత కోసే వరకు ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొంటూ పంటలు పండిం స్తే చివరకు వరుణుని కన్నెర్రతో ధాన్యం నీటి పాలవుతుంది. తుఫాన్ ఇలాగే కొనసాగితే దాన్యం మొలకెత్తే ప్రమాదం ఉందని రైతుల ఆవేదన చెందు తున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ధాన్యం రంగు మారిన, మొలకెత్తిన కొనుగోలు చేస్తే కాస్త ఊరట కలిగే అవకాశం ఉందని రైతులు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

**- లెక్చరర్లకు తగు సూచనలు**

**- విద్యార్థినులకు భరోసా ఇచ్చిన సుడా చైర్మన్**

**సూర్య, కరీంనగర్**



గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటన దృష్ట్యా కరీంనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నేడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి లెక్చరర్లకు సిబ్బందికి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించి విద్యార్థినులకు భరోసా కల్పించారు.కళాశాలలో వసతులపై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యకు వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సాయంత్రం విద్యార్థినులు ఇంటికి వెళ్లే సమయంలో మెయిన్ గేటు వద్ద ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు సుడా చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు పోలీసులు మెయిన్ గేటు వద్ద పర్యవేక్షణ చేసి విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.డిఈవో గంగాధర్,ప్రిన్సిపాల్ నిర్మల, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్,లెక్చరర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికేట్ల ప్రదానం

**సూర్య, కరీంనగర్**

డా.బి.ఎన్.రావు హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (NAC) ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రెండు బ్యాచ్‌లలో శిక్షణ పొందిన 38 మంది మహిళలకు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ డా. బి.ఎన్.రావు, సెక్రటరీ ఝాన్సీ, డా. శ్రీనాథ్ చట్ల, డా. ఎం.డి. అలీమ్, గంగ, NAC అసిస్టెంట్ డైరెక్టర్ జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.డా.బి.ఎన్.రావు మాట్లాడుతూ "మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్తులో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తాము" అన్నారు. NAC అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ "ఈ శిక్షణ మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా గొప్ప ముందడుగు" అని పేర్కొన్నారు.



## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

**- ఏఐఎస్ఎఫ్**

**సూర్య, కరీంనగర్ టౌన్**


రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ అన్నారు. ఈ డిమాండ్‌తో ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భిక్షాటన చేపట్టారు.మచ్చ రమేష్ మాట్లాడుతూ గత మూడు విద్యాసంవత్సరాలుగా రూ.8 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్న ఫీజులు విడుదల చేయకపోవడం సీఎం నిర్లక్ష్యానికి నిదర్శనమని, తక్షణమే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వంపై మిలిటెంట్ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, రాహుల్, ఏ.నోస్, మచ్చ అభిలాష్, రాజేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



# 'ఏఎన్ పీఆర్'తో ట్రాఫిక్ పై నిఘా..

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాను వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ప్రారంభించారు. ఈ సందర్భంగా వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించే ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు,ర్యాష్ డ్రైవింగ్ చేసే వాహనాలు,వేములవాడ పట్టణానికి వచ్చే అనుమానాస్పద వాహనాలను గుర్తించేందుకు పట్టణనికి వచ్చే 05 కీలక ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ పట్టణ పరిధిలోని కోరుట్ల బస్టాండ్, సాయిరక్ష చౌరస్తా, ఒల్డ్ బిడ్జి, తిప్పపూర్ బస్టాండ్ కరీంనగర్ నుండి వచ్చే దారి, సిరిసిల్ల నుండి వచ్చే దారిలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ ( ఏ ఎన్ పీ ఆర్) సీసీ



కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈకెమెరాల ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల,ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి సంబంధిత వాహనాల యజమానులకు ఈ–చాలాన్ జారీ చేయబడుతాయన్నారు. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడం,చోరీ వాహనాలను గుర్తించడం, అనుమానిత వాహనాలు గుర్తించడం,నేర పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. పట్టణ ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, స్పీడ్ పరిమితులలో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడ పట్టణానికి చెందిన ఐఎంఏ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ పట్టణానికి చెందిన ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐలు రామ్మోహన్,రూరల్ ఎస్ఐ వెంకట్రాజం, ఎల్లగౌడ్, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కబ్జా చేసిన ప్రభుత్వం భూమిని స్వాధీన పరుచుకోండి.

**- కిరోసిన్ వ్యాపారి ఆధీనంలో ఉన్న భూమిని మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకోవాలి. - మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి.**

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వ భూమిని అబ్జా చేసుకుని ఎటువంటి హక్కు పత్రాలు లేకుండా అక్రమంగా వినియోగిస్తున్న 20 గుంటల స్థలాన్ని మునిసిపల్ అధికారులు స్వాధీనం చేసుకొని, ప్రజావసరాల కు వినియోగించాలనీ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అక్రమంగా కబ్జా చేసి వినియోగిం చుకుంటన్న భూమిని స్వాధీన పరుచుకోవాలని ముఖ్యమంత్రికి లేక ద్వారా కోరుతున్నట్లు ఆయన తెలిపారు. న్యూ బస్టాండ్ వద్ద 1952 ప్రాంతంలో పెట్రోల్, డీజిల్, దుకాణం లేకపోవ డంతో ప్రజా అవసరాల కోసం దారం వీర మల్లయ్య కు 20 గుంటల భూమిని మున్సిపల్ కేటాయించింది. కేవలం పెట్రోల్, డీజిల్, కిరోసిన్ ఔట్లెట్ ఏర్పాటు చేయడం కోసం కేటాయించారు. పెట్రోల్ బంక్ కేవలం 4 గంటలు మాత్రమే ఉపయోగిస్తున్నారు. మిగతా స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తూ ప్రభుత్వానికి లక్షలాది రూపాయలు నష్టం చేస్తున్నారని ఆయన అన్నారు. భూమికి సంబంధించిన పత్రాలు



సమర్పించాలని మున్సిపల్ కోరినా, దారం వీరమల్లయ్య జీవిత కాలంలో ఎటువంటి ఆధార పత్రాలు సమర్పించలేదు. కిబాల 1975 వరకు మున్సిపాలిటీకి సమర్పించలేకపోయార న్నారు. 1952 లో మున్సిపల్ 20 గుంటలు పెట్రోల్, డీసెల్ కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం కి బాల రు.2,000 విలువతో కేటాయించింద˘న్నారు. దారం వీరమల్లయ్య మరణంనంతరం వార ˘సులు కిబాలాను తెరపైకి తీసుకు వచ్చారు. కిబాల 1952 లో కేటాయించినట్లు పేర్కొన గా, 1958 లో పత్రం తయారీ అయినట్లు తేలింది. మున్సిపాలిటీ నోటీసులు జారీ చేయటంతో ఆక్రమణదారులు కోర్టును ఆశ్రయించడం జరిగింది అక్రమనదారులు ఇంజెక్షన్ కోసం వెళ్ళారు కానీ ఏనాడు యాజమాన్య హక్కుల టైటిల్ కోసం కోర్టులను ఆశ్రయించలేద జీవన్ రెడ్డి వెల్లడించారు. దారం పురుషోత్తం ఒక సందర్భంలో యాజమాన్య హక్కులు లేవని కబ్జాలో మాత్రమే ఉన్నామని చెప్పారనీ దారం వీర మల్లయ్య కబ్జా లో మాత్రమే ఉన్నారని, యజమాని అయి ఉంటే పట్టదార్ కాలం నంబర్ 8 లో నమోదు చేసేవారని, పిటిషనర్ కోర్టుకు సమర్పించిన పత్రంలో సైతం పట్టాదారు కాలమ్ లో పేరు లేనిది సమర్పించారని కోర్టు పేర్కొందనీ జీవన్ రెడ్డి వెల్లడించారు. సహజంగా మున్సిపాలిటీ ప్రభుత్వ అనుమతి లేకుండ భూమి కేటాయించరాదని ప్రభుత్వ అనుమతి పొందినట్టు ఏవిధమైన ఆదారం లేనందున పెట్రోల్, డీజిల్, కిరోసిన్ కోసం కేటాయించిన భూమిని ఇతర అవసరాలకు వినియోగించడం చట్టపరంగా చెల్లదనీ ఆ భూమిని వెంటనే స్వాధీన పరుచు కోవాలని ఆయన కోరారు. జగిత్యాల పట్టణం లోని మున్సిపాలిటీకి చెందిన సర్వే నంబర్ 138 లో ఏవిధమైన యాజమాన్య హక్కులు లేకుండా అక్రమ స్వాధీనంలో ఉన్న ఆస్తులను మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు లేఖలు రాస్తామని అన్నారు.

# హుజూరాబాద్‌లో భారీ వర్షం

**- 21.15 సె.మీ. వర్షపాతం నమోదు**

**సూర్య, హుజూరాబాద్**

హుజురాబాద్ ప్రాంతంలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భారీ వర్షం కురవగా, 21.15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఉదయం నుండి రాత్రి వరకు ఒక మోస్తారు నుండి భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా ఉదయం నుండి కురుస్తున్న వర్షాలతో హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ, ప్రతాపవాడ, కుమ్మరివాడ, గాంధీనగర్, పద్మానగర్, బుడగ జంగాల కాలనీ తదితర ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో నీటిమయం అయ్యాయి. హుజురాబాద్ పట్టణ శివారులోని చిలుక వాగు పొంగడంతో కనుకులగిద్ద – హుజురాబాద్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. పలువురి ఇళ్లలోకి నీరు చేరింది. పట్టణంలోని డ్రైనేజీలన్ని వర్షపు నీటితో నిండి పారుతుం డడంతో ఎక్కువైన నీరు లోతట్టు ప్రాంతాలలోని ఇండ్లకు చేరాయి. పలువురు తమ ఇళ్లలోకి చేరిన నీటిని బకెట్లతో బయటికి పోశారు. రెండు నెలల క్రితం హుజురాబాద్ లో 24 సెంటీమీటర్ల వర్షం



కురవగా మరోసారి సైతం భారీ వర్షం నమోదు కావడంతో పాత ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ కనకయ్య సూచించారు. ఎలాంటి సమస్య వచ్చిన అధికారు లకు సమాచారం అందించాలని ఆయన కోరారు.







## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం అన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అందరు అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరు చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## కరీంనగర్‌లో క్లాత్ స్టోర్, ఫోటో స్టూడియోలో భారీ అగ్ని ప్రమాదం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ టవర్ సర్కిల్ సమీపంలో ఉన్న జి౦1 అంతస్తుల భవనంలో క్లాత్ స్టోర్, ఫోటో స్టూడియోలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న కరీంనగర్ ఫైర్ యూనిట్ మానకొండూర్ ఎంఫీటీ సిబ్బంది సహకారంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో సుమారు రూ.50 లక్షల నష్టం జరిగినట్లు అంచనా.విద్యుత్ పరికరాలు పూర్తిగా ఆఫ్ చేయబడినప్పటికీ మంటలు చెలరేగిన కారణంగా, అగ్ని ప్రమాదం ఉద్దేశపూర్వకంగా జరిగిందని (%ూ=ూచీ%) అనుమానం వ్యక్తమవుతోంది. ఘటనపై వన్‌టౌన్ పోలీసులతో కలిసి దర్యాప్తు జరుగుతోంది.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ "ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ కాల్ ఆలస్యంగా రావడం విచారకరం. ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ప్రజలకు అగ్నిమాపక శాఖ అత్యవసర ఫోన్ నంబర్లు తెలియకపోవడం బాధాకరం. ఇకపై ఎవరైనా ఇలాంటి ప్రమాదాలు గమనించిన వెంటనే 101, 2243 399, 8712699140, 8712699141, 8712699143 నంబర్లకు తక్షణం కాల్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఒక్క నిమిషం ఆలస్యం కూడా ప్రాణ నష్టం కలిగించవచ్చు" అని అన్నారు.ప్రమాదంపై పూర్తి వివరాలు పోలీసు విచారణ అనంతరం వెల్లడించనున్నారు.



# భారీ వర్షాలతో రైతన్నలు అతలాకుతలం

## - తడిసిన ఆరబోసిన ధాన్యం కుప్పలు

**సూర్య, హుజురాబాద్**

మొంతా తుఫాన్ ప్రభావంతో హుజురాబాద్ డివిజన్ లోని పలు మండలాల్లో బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు భారీ వర్షాలు కురిసాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో ముందుగా వేసిన వరి పంటలు కోతలు పూర్తయి కుప్పలు పెట్టడంతో అవి తడిసి పోవడంతో రైతులు అతలాకుతులమవుతున్నారు. బుధవారం తుఫాను కారణంగా హుజురాబాద్ లో 211.5 సెంటీమీటర్ల వర్షపాతం కురవగా, సైదాపూర్ లో 111.3, శంకరపట్నం మండలంలో 100.4, ఇల్లందకుంట మండలంలో 67.0, వీణవంక మండలంలో 62.3, జమ్మికుంట మండలంలో 49.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. హుజురాబాద్ మండలంలో 23 వేల ఎకరాలలో వరి సాగు కాగా ముందుగా వేసిన వరి పంటల్లో 30 నుండి 40 శాతం వరకు వరికోతలు పూర్తయ్యాయి. కొంత మంది రైతులు తమ పొలాల వద్దనే వరి ధాన్యాన్ని ఆరబోయగా, మరికొందరు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తీసుకొని వెళ్లి కుప్పలు పోశారు. హుజురాబాద్ మండలంలో రంగాపూర్, రాంపూర్, పోతిరెడ్డిపేట,



సింగాపూర్, తుమ్మనపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కొంత మంది రైతుల ధాన్యం రైస్ మిల్లులకు వెళ్లగా మరి కొంత మంది రైతులవి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, రోడ్లపై, పొలాల వద్ద కుప్పలు పోసి ఉన్నాయి. బుధ వారం ఉదయం నుండి భారీ వర్షం కురుస్తుండ డంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆరబోసిన ధాన్యం కుప్పలు తడవకుండా ఉండేందుకు కవర్లను ఉంచినప్పటికి భారీ వర్షం కావడంతో కొన్ని ప్రాంతాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం తడవడంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటే తక్కువ ధర రైతులకు అందిస్తారు. ప్రకృతి కోపం వల్ల జరిగిన నష్టం వల్ల రైతులు మాత్రమే నష్టపోతున్నారని కందుగులకు చెందిన గోలి రాజిరెడ్డి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. తాను 9 ఎకరాలలో వరి పండించాలని ధాన్యం ఇంకా విక్రయించలేదని, భారీ వర్షం మూలంగా వరి ధాన్యం కుప్పలుగా పోసిన ప్రాంతమంతా నీటితో నిండిందని, తడిసిన ధాన్యం కు మద్దతు ధర తక్కువ అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

### భారీ వర్షానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఏవో భూమి రెడ్డి**



భారీ వర్షాల మూలంగా వరి కోతలు పూర్తయిన రైతులు తమ ధాన్యాన్ని తడవకుండా ఉండేందుకు ఎత్తు ప్రాంతంలో ధాన్యం పోసి పరదాలు కప్పాలని అన్నారు. ఇంకా వరి కోత పూర్తికాని సమయంలో భారీ వర్షానికి పైరు పడిపోయి, పైరు నీట మునిగి ఉంటే మొలకలు వచ్చే పరిస్థితిలో 5 శాతం ఉప్పు ద్రావణాన్ని స్ప్రే చేయాలని అన్నారు. అకాల వర్షంతో రైతులు తమ పంట మద్దతు ధర విషయంలో ఏమవుతుందోనని ఆందోళనలో ఉన్నారు.

## దొంగతనం చేసిన నేరస్థుడు అరెస్ట్

**- రూ.12 లక్షల బంగారం స్వాధీనం**

**సూర్య, కరీంనగర్**



తీగలగుట్టపల్లి రెవెన్యూ కాలనీలో ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనం చేసిన నిందితుడు మహమ్మద్ ముస్తాక్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు 91 గ్రాముల బంగారం, రూ.5,000 నగదు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు ఆన్లైన్ బెట్టింగ్ యాప్ "డాష్ రమ్మీ"కు బానిసై లక్షల్లో నష్టపోయి అప్పుల్లో కూరుకుపోయి దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఏసీపీ విజయ్ కుమార్ పర్యవేక్షణలో రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి, సిసిఎస్ సీఐ ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలోని బృందం నిందితుడిని పట్టుకుంది.ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో ఎస్సై లక్ష్మారెడ్డి, హెచ్‌సి ఎండి హసనుద్దీన్, పీసీలు ఎన్.శేఖర్, ఎండి ఖలీఫా, శ్రీరాములు, సల్మాన్ లు పాల్గొన్నారు. సీపీ గౌష్ ఆలం ఐపీఎస్, ఏసీపీ విజయ్‌కుమార్ పోలీసులు చేసిన కృషిని అభినందించి బృందానికి నగదు రివార్డు ప్రకటించారు.

## డాడీస్ రోడ్ వాహన సేఫ్టీ క్యూ ఆర్ ను వినియోగించుకోవాలి

**- సారంగాపూర్ ఎస్సై పాకాల గీత**

**సూర్య, సారంగాపూర్**



వాహనదారుల భద్రతలో భాగంగా డాడీస్ రోడ్ వాహన సేఫ్టీ క్యూ ఆర్ ను వాహనదారులు వినియోగిం చుకోవాలని సారంగాపూర్ ఎస్సై పాకాల గీత పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో క్యూ ఆర్ స్టిక్కర్ ఎస్సై గీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాద సందేశం,రక్త నిధి,పార్కింగ్ సమస్య,పత్రములు భద్రపరచుట, రిమైండర్లు , లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు.అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే డాడీస్ రోడ్ యాప్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో యాప్ ప్రతినిధులు ప్రేమానందం, ఆదేపు వెంకటేష్, గంగయ్య,సిబ్బంది పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆఫీస్ ముట్టడి చేసిన ఎబివిపి నాయకులు

**సూర్య, కరీంనగర్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) రాష్ట్ర పిలుపు మేరకు కరీంనగర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయాన్ని విద్యార్థులు ముట్టడించారు. పెండింగ్‌లో ఉన్న రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది. రాష్ట్రంలో విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడింది. వెంటనే బకాయిలు చెల్లించకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడ తిరిగినా అడ్డుకుంటాం" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి యోగేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విగ్నేష్, వంశీ, ప్రదీప్, అజయ్, సాయి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్..

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడానికి నవంబర్ 3 నుండి 11వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చిన్న ప్లాస్టిక్ కవర్ కూడా ఉండకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, రోడ్లను శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయాలని, గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారిని గుర్తించి వారికి జరిమానా విధించాలని సూచించారు.తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. తాగునీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలా పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన నూతన ఎంపిడిఓలు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



గ్రూప్ -1 నియామకాలలో భాగంగా జగిత్యాల జిల్లాకు కేటాయించిన ఎంపిడిఓలు బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ నేపథ్యంలో నూతన ఎంపిడివోలను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడివో లకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రజలకు చేరవేస్తూ అంకితభావంతో విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో నరేష్, డిపివో మదన్ మోహన్, పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం రైతు వేదికలో తహశీల్దార్,ఎంపీడీఓ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కల్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహాశీల్దార్ తాడ స్వరూప రాణి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతి దేవి,నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,బోయిని వేణుగోపాల్,పూదరి వేణుగోపాల్ గౌడ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,తేలు వెంకన్న,వంగ కనకయ్య,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, గోగురి మురారి రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్,సీనియర్ నాయకుడు గజ్జెల రాములు,సాంబారి బాబు,గూళ్ల రాజు,మధు,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా ఉండవలసిన సమయం

**- తుఫాను వల్ల తడిసి ముద్దవుతున్న ధాన్యం..**

**- కరీంనగర్ మాడిశెట్టి సంతోష్ కుమార్**

**సూర్య, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**




ఈ తుఫాను వల్ల కరీంనగర్ రూరల్ మండలంలో ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల వల్ల ఆరుకాలం పండించిన పంట రైతన్నకు చేతికి అందే సమయంలో ఈ తుఫాను వల్ల తీవ్రమైన నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడ్డది కావున కలెక్టర్ గారితో ఎమ్మార్వో గారితో నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వంపై ఉన్నది కావున వెంటనే ప్రభుత్వం స్పందించి అధికారులతో ప్రత్యేక సహాయ చర్యలను చేపట్టి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన తాడిపత్రిలను కబుర్లను అందుబాటులో ఉంచి సమగ్ర దర్యాప్తు చేపట్టి రైతులకు బాసటగా ఉండవలసిన సమయం ఏర్పడింది కావున ఈ ఆపత్కాల సమయంలో ఆరుకాలం కష్టపడ్డ రైతన్నలకు అండదండలుగా ఉండాలి అంటూ తెలియజేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వము తెలంగాణ రైతంగానికి బాసటగా ఉంటూ బిజెపి నాయకులు కూడా అందుబాటులో ఉండాలని తెలియజేశారు..

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మేనేజర్ హస్తి పెంచలయ్య కు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ (బిఎంఎస్)ఆర్జీ-3 ఏరియా బ్రాంచ్ సెక్రటరీ రౌతు రమేష్ వినతిపత్రం అందజేశారు. పలు సమస్యలతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ పున్నమనేని వేణుగోపాల్ రావు, ఆర్జీ-3 ఏరియా వైస్ ప్రెసిడెంట్ అరుకల ప్రసాద్, అడ్రియాల గని ఫిట్ కార్యదర్శి మీనుగు సంతోష్, జాడి వెంకటేష్, అసిస్టెంట్ ఫీట్ కార్యదర్శి చాట్ల వెంకటేష్, షిఫ్ట్ ఇంఛార్జిలు రాయవేణి రమేష్, భీమరి సంతోష్, హరీష్, రాజు, తిరుపతి, వెంకట సాయి, తదితరులు పాల్గొన్నారు.



# అగ్రహారం డైరీ కేంద్రంలో నాణ్యతలోపం

**- కాలంచెల్లిన ఉత్పత్తులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం - వినియోగదారుడికి బూజుపట్టిన దూద్ పేడా విక్రయం**

**- డైరీ నిర్వాహకంపై వినియోగదారుల విమర్శలు - అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో నిర్వహిస్తున్న కరీంనగర్ డైరీలో విక్రయిస్తున్న పాల ఉత్పత్తులలో నాణ్యత కొరవడిందని వినియోగదారుల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాలంచెల్లిన పాల ఉత్పత్తులు విక్రయించి, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడుతున్నారు. వివరాల్లో కెళితే డైరీ కేంద్రంలో దూధ్ పెడ కొనుగోలు చేయగా, అందులో బూజుతో ఉన్న దూధ్ పెడ ప్రత్యక్షమైంది. దీనిపై సంటి రాజేందర్ అనే వినియోగదారుడు సిబ్బందిని ప్రశ్నించగా, సమాధానం ఇవ్వడంలో సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపాడు. సంబంధిత డైరీలో అధికారులు తనిఖీలు నిర్వహించి, నాణ్యత ప్రమాణాలు పాటించని నిర్వాహకులపై చర్యలు









తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశాడు.

**- డైరీపై వినియోగదారుల్లో ఆందోళన**

సిరిసిల్ల -వేములవాడ ప్రధాన రహదారిపై ఉన్న ఈ డైరీలో పాడైపోయిన పదార్థాలు విక్రయించడంపై వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి లాభాల కోసం ఇలాంటి నాణ్యతలేని ఉత్పత్తులను విక్రయించడం చాలా తీవ్రమైన నిర్లక్ష్యం అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- అధికారులు దృష్టి సారించాలి**

సిరిసిల్ల - వేములవాడ ప్రధాన రహదారి డైరీ ఉండడంతో, నిత్యం వినియోదారుల రద్దీ ఉంటుందని, కానీ నిర్వాహకులు మాత్రం ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఆహార భద్రతా శాఖ అధికారులు దృష్టి సారించాలని, తరచూ తనిఖీలు నిర్వహించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వినియోగదారులు, ప్రజా సంఘాలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

**బూజుపట్టిన దూద్ పెడ ఆందోళన కలిగించింది**
**- సంటి రాజేందర్, వేములవాడ**

కరీంనగర్ డైరీపై ప్రజలు నమ్మకంతో పాల ఉత్పత్తులను కొనుగోలు చేస్తాం. కానీ ఇప్పుడు బూజు పట్టిన పదార్థాలు అమ్మడం చాలా నిరాశ కలిగిస్తోంది. అధికారులు వెంటనే దర్యాప్తు చేసి బాధ్యులను శిక్షించాలి. ఇది ఒక్కసారి జరిగినదిగా వదిలేస్తే, రేపు మరెవరో ఇలాగే ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడతారు.

## నవంబర్ 1న చలో హైదరాబాద్- దళితుల ఆత్మ గౌరవ ర్యాలీ కి భారీగా తరలి రావాలి.

**- ఏమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్.**

**సూర్య, ఇల్లంతకుంట**



నవంబర్ 1 న చలో హైదరాబాద్,దళితుల ఆత్మగౌరవ ర్యాలీ కి దళితులు భారీగా తరలిరావాలని ఏమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపల్లి రాకేష్ మాదిగ పిలుపు నిచ్చారు. ఏమ్మార్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు,పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిపై నేటి వరకు కేసు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న దళితుల ఆత్మ గౌరవ నిరసన కార్యక్రమానికి జిల్లా, మండలం లోని దళితులంతా తరలి రావాలని కోరారు. సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు.ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పీ జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ, మండల ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ,సీనియర్ నాయకులు బదుగు లింగం మాదిగ,తద్దపెల్లి రాములు మాదిగ,సంపతి కొమురయ్య మాదిగ,ఎర్ర దేవరాజు మాదిగ,సావనపెల్లి ప్రభాకర్ మాదిగ,బోయిని మహేష్ మాదిగ,కొమ్ముల మహేష్ మహేష్ మాదిగ,పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన బొంగోని నిశిత

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట కు చెందిన బొంగోని నిశిత ఎంబీబీఎస్ లో సీటు సాధించింది. మొదటి దశ కౌన్సెలింగ్లో భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో, రెండో దశలో మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందింది. నిశిత రాష్ట్ర ర్యాంక్ 2708, ఆల్ ఇండియా ర్యాంక్ 146432 సాధించింది. ఎటువంటి లాంగ్‌టర్మ్ కోచింగ్ లేకుండా మొదటి ప్రయత్నంలోనే ఈ విజయాన్ని సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.నిషిత విద్యను కేరళ మోడల్ హైస్కూల్, ఇల్లంతకుంటలో, ఇంటర్ విద్యను ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజ్, కొత్తపల్లిలో పూర్తి చేసింది. తల్లిదండ్రులు బొంగోని సత్యనారాయణ, జ్యోతి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్థులు, బంధువులు, ఉపాధ్యాయులు నిశితను అభినందించారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్లు

**సూర్య, రామడుగు**

రామడుగు మండలం లోని వెంకట్రావుపల్లి లక్ష్మీపూర్ గోపాలరావుపేట రామడుగు తిరుమలపూర్‌లో ప్రాథమిక సహకార సంఘం సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బంది సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు లు ప్రారంభించారు. అనం తరం ఈ సందర్భంగా చైర్మన్లు బొమ్మర వేణితిరుమల వీర్ల వెంకటేశ్వర రావులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహిం చాలి అని సెంటర్ నిర్వాహలకు సూచనలు అందించారు. ఈ కార్యక్ర మంలో సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు వైస్ చైర్మన్ పిండి సత్యం మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ సింగిల్ విండో డైరెక్టర్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## యూనిటీ మార్చ్ ర్యాలీని విజయవంతం చేద్దాం.

**సూర్య, రామడుగు**



ఈనెల అక్టోబర్ 31న మాజీ ఉప ప్రధానిఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం తెలంగాణచౌక్ నుండి టవర్ సర్కిల్ వరకు నిర్వహించే యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయడానికి పశ్చిమ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి కన్వీనర్ అధ్యక్షతన బూత్ ఆ పై స్థాయి నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూనిటీ మార్చ్ జిల్లా ఇన్చార్జి గుజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ 31న నిర్వహించే సర్దార్ వల్లభాయ్ పటేల్ యూనిటీ మార్చుకు పశ్చిమ జోన్ నుండి ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కోమాల ఆంజనేయులు బేతి మహేందర్ రెడ్డి ఎన్నంప్రకాష్ బండ రమణారెడ్డి నరహరి లక్ష్మారెడ్డి బందారి శ్రీనివాస్ రాగి సత్యనారాయణ ఈ రెడ్డి తిరుమలరెడ్డి రాయదుర్గం సోమశేఖర్ ఓదెల చందర్ అనుముండ్ల సంపత్ పాల్గొన్నారు.

## పోలీష్ కళా బృందంచే అవగాహన

**సూర్య,రాయికల్**



మండలం లోని ఇటిక్యాల తెలంగాణ మోడల్ స్కూల్ నందు పోలీస్ అమర వీరుల వారోత్స వాలు భాగంగా విద్యార్థులకు సైబర్ నేరాలు,డ్రగ్స్ నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు,మూఢ నమ్మకాలు,ఆధునిక చట్టాలు మీద పోలీస్ కళా బృందం చేత పాటల తో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక రుగ్మతల పట్ల అవగాహన కల్గి ఉండాలని,ప్రతి ఒక్కరు సామాజిక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ఏ.ఎస్సై దేవేందర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పోలీస్ కళా బృందం పాల్గొన్నారు.

## అకాల వర్షాల కారణంగా రైతులు జాగ్రత్తగా ధాన్యాన్ని కాపాడుకోవాలి

**సూర్య, మేడిపల్లి**



ప్రస్తుతము మొంథా తుఫాను కారణంగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు జాగ్రత్తగా ఉండాలని, వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ టార్పాలిన్ కవర్లు కప్పుకోవాలని బుధవారం రోజు మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి, కాచారం గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సాజిద్ అలీ అన్నారు. కాగా మేడిపల్లి భీమారం రెండు మండలాలలో బుధవారం రోజు కురిసిన అకాల వర్షానికి కోతకు సిద్ధంగా ఉన్న వరి ధాన్యం నేలరాలే అవకాశం ఉన్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను వేగవంతంగా నిర్మించుకోవాలి

**సూర్య, ఇబ్రహీంపట్నం**



ఇందిరమ్మ ఇండ్లపనులను లబ్దిదారులు వేగవంతంగా నిర్మించుకోవాలని ఎవరైనా లబ్ధిదారులు ఇండ్లు మంజూరై ఇప్పటివరకు నిర్మించుకోకపోతే నోటీసులు జారీ చేసి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేస్తామని ఎంపీడీవో చిప్ప గణేష్ అన్నారు బుధవారం మండలంలోని ఎర్దండి కొత్తూరు కేశపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు అలాగే గోదావరి ఉధృతిని పరిశీలించి గోదావరి వైపు ఎవరు వెళ్ళొ వద్దని తెలిపారు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని తెలిపారు పోస్టల్ ద్వారా పంపిణీ చేస్తున్న పింఛన్లను ఏ విధంగా పంపిణీ చేస్తున్నారు పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ కొండయ్య పంచాయతీ కార్యదర్శులు రాకేష్ రాణి మనోజ్ పాల్గొన్నారు

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఆర్జీ-1 జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగిరెడ్డిపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలను ఆర్జీ-1 జీఎం దొనకొండ లలిత్ కుమార్ బుధవారం ప్రారంభించారు. తోట సమ్మయ్య స్మారకార్థం పోటీలు ఏర్పాటు చేశారు. సమ్మయ్య అల్లులు రమేష్, శ్రవణ్, గణేష్, శివ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి వచ్చిన ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి పోటీలను ఏర్పాటు చేయడం స్నేహభావానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కే. చంద్రశేఖర్, 11 ఏ గని ఏజెంట్ చిలుక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఏలువాక ఓదెలు పాల్గొన్నారు.

## ప్రజలు తుఫాన్ పట్ల జాగ్రత్తగా ఉండాలి

**సూర్య, కొత్తపల్లి**

ప్రజలు తుఫాన్ పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల సమయం లో ఇంట్లో విద్యుత్ సరఫరా నిలిపివేయాలి, విద్యుత్ పరికరాలను టీవీ ఫ్యాన్ ఫ్రిడ్జను ఆఫ్ చేయాలి, శిథిల భవనాలు చెట్లు, విద్యుత్ స్తంభాల కింద నిలబడకుండా జాగ్రత్తగా ఉండాలి ఎమర్జెన్సీ మెడికల్ కిట్ పక్కన ఉంచుకోవాలి వేలాడుతున్న విద్యుత్ తీగల దగ్గరికి వెళ్ళకూడదు అని తెలిపారు. పలు జాగ్రత్తలతో ప్రజలు అప్రమత్తతో ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సభ్యులు పాల్గొన్నారు.

# 24 ఏళ్ల తర్వాత సింగరేణీయులను ఉద్దేశించి మాట్లాడటం ఆనందంగా ఉంది

**- బహుముఖ విస్తరణతోనే సింగరేణి భవిష్యత్ - ప్రక్రియ పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు**

**- విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా మాజీ సీఎండీ ఎ.పి.వి.ఎన్.శర్మ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి పనిలో/ ప్రక్రియలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం అంతగా ఉండదని, లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు, అవినీతికి ఆస్కారం ఉంటుందని సింగరేణి సంస్థ మాజీ సీఎండీ ఏపీవీఎన్. శర్మ అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎ.పి.వి.ఎన్.శర్మ ప్రసంగిస్తూ సింగరేణి సంస్థలో పనిచేసిన కాలంలో తీసుకువచ్చిన సంస్కరణల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని, ఇప్పటికే కొన్ని విదేశాల్లో బొగ్గు



తవ్వకాన్ని నిలిపివేశారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు విస్తరించడం హర్షించదగిన విషయమని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్ మాట్లాడుతూ 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణి సంస్థకు తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ అని ప్రశంసించారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని, రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్, థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి అన్వేషణ జరుపుతోందని, ఈ విధంగా బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థ గాను, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ సంస్థగాను విస్తరించనుందని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, మొకల్లా తిరుమల రావు, పలువురు అధికారులు ఏపీవీఎన్ శర్మ సేవలను గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మానికి విచ్చేసిన ఆయనను ఘనంగా సన్మాని ంచారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదవత్ వెంకన్న జాదవ్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం(కో-ఆర్డినేషన్) తాడబోయిన శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీ.

**- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో కాంగ్రెస్ నాయకుల అత్యుత్సాహం..**

**- ప్రభుత్వ కార్యక్రమాల...కాంగ్రెస్ పార్టీ సమావేశాలా...?**

**- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి:కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తు_న్నారని ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తెలిపారు.బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంలో అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తరపున నిర్వహించే కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ సమావేశాలుగా చిత్రీకరించే ప్రయత్నం కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారని,దానికి అధికారులే భాధ్యత వహించాలని మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లోనూ అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ ఏలాంటి పదవులు లేకున్నా స్టేజీలపై కూర్చుంటూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్నారు.420హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పటివరకు ఎవరికి ఇవ్వలేదని,అబద్ధాల పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు గట్టి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అంజయ్య తెలిపారు.

## తూఫాన్ ప్రభావంతో రైతులు అప్రమత్తం ఉండాలి

**.- చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**



తుఫాన్ ప్రభావం తో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.కరీంనగర్ కలెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడి,అన్ని శాఖలు అధికారులు ప్రజలకి అందుబాటులో ఉండాలని సూచించారు.ఐకెపి కేంద్రాలు ప్రారంభం అయినా నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలని, టార్ఫలిన్ రైతులకి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులకి,సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.తుఫాన్ ప్రబావం వర్షాలు ఎక్కువగా కురుస్తున్న నేపథ్యంలో నియోజకవర్గం ప్రజల భద్రత పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రెవెన్యూ, విద్యుత్ సిబ్బంది తో మాట్లాడి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.



## రన్ ఫర్ యూనిటీ' విజయవంతం చేయండి

**- కరీంనగర్ సీపీ గౌస్ ఆలం పిలుపు**

**సూర్య కరీంనగర్**

భారతదేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారతదేశ తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.తేదీ: 31-10-2025 శుక్రవారం రోజున ఉదయం 6:00 గంటలకు 5 కిలోమీటర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పరుగు అలుగునూర్ చౌరస్తా వద్ద ప్రారంభమై, అలుగునూర్ చౌరస్తా, ఎన్టీఆర్ విగ్రహం, కమాన్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా సాగి, పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముగుస్తుంది.ఈ 'రన్ ఫర్ యూనిటీ' లో పాల్గొనదలిచిన వారు కింద తెలిపిన లింక్ ద్వారా తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.

https://docs.google.com/forms/d/e/1FAIpQLSc3BIKEJge-voUAlE1jLJ08Pdw74rTUUA3UclXpTR0T3Q2zg/viewformuspRdialogఈ పరుగులో పాల్గొనే ప్రతి సభ్యుడికి ఒక టీ షర్ట్ అందజేయ బడుతుంది.కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో ఈ పరుగులో పాల్గొని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌష్ ఆలం ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## షాపింగ్ యజమానుల ఉదారత...రూ.లక్ష ఆర్థిక సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు తమ ఉదారతను చాటు కున్నారు. సెంటినరీ కాలనీ లోని సూపర్ మార్కెట్ లో పనిచేసే తుంగల మహేశ్ ఈ నెల 18 వ తేదీన ఆకాల మరణం చెందారు. షాపింగ్ కాంప్లెక్స్ యజమానుల%శీ%దరు కలిసి రూ.లక్ష జమ చేశారు. మహేష్ కుటుంబ సభ్యులు తుంగల రమాదేవి, అశ్రీతు, హశ్రితు లకు ఈ డబ్బులను డిపాజిట్ చేసి సదరు పత్రాన్ని దశదిన కర్మ సందర్భంగా అందించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు ఆకుల నారాయణ, గట్ల సంపత్ రెడ్డి, దొడ్ల శ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి, వంశీ, షాపింగ్ సెంటర్ యజమానులు పాల్గొన్నారు.



## ఘనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు.

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సంతనూరు బాలు ఆధ్వర్యంలో చందుర్తి మండలకేంద్రం లోని స్థానిక రాజీవ్ గాంధీ బస్టాండ్ ఆవరణలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేత నవీన్ జన్మదిన వేడుకలను బుధవారం రోజున చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. నవీన్ జన్మదిన సంద ర్భంగా ప్రయాణికులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నవీన్ నియోజకవర్గంలో పాటు జిల్లాలో అనేక పదవులను చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించాలని కాంగ్రెస్ బలోపేతానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలో గుర్తింపు చేస్తూ పార్టీబలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు.నవీన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ కాంగ్రెస్ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లోనాయకులు పెంట శ్రీకాంత్, పసుల ప్రణయ్, మల్లారపు రాజేందర్, మదన్, ఉదయ్, సన్నీ, లింగంపల్లి అజయ్, శ్రీకాంత్, అరవింద్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను ప్రేమించలేని వారు మూరు?లు

**- ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సేవ అనేది మనస్సు పొరల నుంచి రావాలని, తల్లిదండ్రులకు మొదట సేవ చేయాలని, వారిని ప్రేమించలేని వారు మూరు?లని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ అన్నారు. సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో పెద్దపల్లి జిల్లాలో మొదటి బహుమతి కళాశాలలో చదువుతున్న మోతుకూరి హన్సిక ఎంపికై రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా 8వ కాలనీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్ అధ్యక్షతన జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలియకపోవడం తప్పు కాదని, తెలుసుకోక పోవడం తప్పు అన్నారు. ఇలాంటి వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం ద్వారా మానవత విలువలు తెలుస్తాయన్నారు. ఎంతో కష్టపడి చదివిస్తున్న . తల్లిదండ్రులతో పాటు భగవంతుని అనుగ్రహం ఉండాలన్నారు. మొదటి బహుమతి సాధించిన హన్సికను సర్టిఫికెట్, శాలువా, సత్యసాయి చిత్రపటం, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, సేవాదళ్ కో-ఆర్డినేటర్ హన్మంతరావు, మెడికల్ కో-ఆర్డినేటర్ సుబ్బారావు, పి.మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో రెండు దుకాణాలలో చోరీ ప్రయత్నం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో దొంగలు ఒకేరోజు రాత్రి రెండు షాపుల షట్టర్లు పగలగొట్టి చోరీకి ప్రయత్నించారు మంగళవారం రాత్రి పాత సిటీ కేబుల్ లైన్లో ఉన్న డిస్కౌంట్ స్టోర్ మొబైల్ షాప్ షెటర్లు పైకి ఎత్తి లోనికి ప్రవేశించడానికి ప్రయత్నించారు అదేవిధంగా వీణవంక రోడ్లో ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా సంగీత మొబైల్స్ పక్కన ఉన్న ఎస్ ఎల్ ఎస్ జువెలర్స్ షట్టర్ తాళాలు కూడా పగలగొట్టి షట్టర్ పైకి ఎత్తి చోరీకి ప్రయత్నం చేశారు సమాచారం తెలుసుకున్న పోలీసు బృందాలు సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి క్లూస్ టీమ్ డాగ్ స్క్వాడ్ తో చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు దొంగలు గడ్డపారతో షట్టర్లు పైకి లేపి చోరీయత్నం చేశారు షాపు యజమానులు పరిశీలించగా తమ దుకాణాలలో ఎలాంటి వస్తువులు పోలేదని నిర్ధారణకు వచ్చారు సిసి కెమెరాలు బిగించిన నేపథ్యంలో దొంగలు భయపడి ఉంటారని భావిస్తున్నారు కాగా పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రాంతాల్లోనే దొంగలు చోరీకి ప్రయత్నించడంతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయకపోతే రాష్ట్రాన్ని రణరంగం చేస్తాం

## - మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్

**సూర్య కరీంనగర్**

కరీంనగర్‌లో పోలీసుల నిర్బంధాల మధ్య BRSV విద్యార్థులు భారీ సంఖ్యలో కలెక్టరేట్ ముట్టడి చేశారు. సుమారు 2000 మంది విద్యార్థులు వర్షాన్ని లెక్కచేయకుండా తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పొన్నం




అనిల్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, “రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తోంది. విద్యార్థుల సమస్యలపై సీఎం మొండి వైఖరి విడనాడకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలతో గద్దె దించేవరకు పోరాటం కొనసాగిస్తాం” అన్నారు. BRSVజిల్లా కోఆర్డినేటర్ ధ్యావ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నగర, యూనివర్సిటీ, నియోజకవర్గ BRSVనాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, “రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తోంది. విద్యార్థుల సమస్యలపై సీఎం మొండి వైఖరి



విడనాడకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలతో గద్దె దించేవరకు పోరాటం కొనసాగిస్తాం” అన్నారు. BRSV జిల్లా కోఆర్డినేటర్ ధ్యావ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నగర, యూనివర్సిటీ, నియోజకవర్గ BRSV నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రీ ఎంబర్స్ మెంట్ ,స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి

**- బిఆర్ ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టే కోల లక్ష్మణ్ కుమార్**

**సూర్య కొత్తపల్లి**



పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,రీ ఎంబర్స్ మెంట్ లను రాష్ట్ర ప్రభుత్వ తక్షణమే విడుదల చేసి విద్యార్థులను, విద్యాసంస్థల యాజమాన్యాలను ఆదుకోవాలని బి ,ఆర్ ,ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయ కులు న్యాయవాది కట్టే కోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తక్షణమే స్కాలర్షిప్లను రీయంబర్స్మెంట్ను విడుదల చేస్తామని చెప్పి విద్యార్థులను తీవ్రంగా మోసం చేసింది అని దుయ్యబట్టారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ నెరవేర్చాలని లేనిపక్షంలో జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ కు గుణపాఠం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాసంస్థల యజమాన్యాలు కచ్చితంగా చెబుతారని హెచ్చరించారు. తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బి. ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నిందితుడు పై కఠిన చర్యలు తీసుకోవాలి

**- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**



గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన అటెండర్ యాకూబ్ పాషా పై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ రాజ్యాధికార రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలం నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థినిల బాత్రూంలో కెమెరాలు పెట్టి విద్యార్థుల చిత్రాలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి అసాంఘిక కార్యక్రమానికి పాల్పడ్డ యాకూబ్ భాషా పై దిశ చట్టం కింద కేసు నమోదు చేయాలన్నారు. ఈ యొక్క సంఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో పునరావృతం కాకుండా చూడాలని ఉన్నత అధికారులు పూర్తి బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ తక్షణమే ఆ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి సమగ్రమైన విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షం లో బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్నిహెచ్చరించారు.

## కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని కోర్టు సముదాయ ఆవరణలో పర్యావ రణ పరిరక్షణ కోసం బుధవారం న్యాయమూర్తులు పిబి. కిరణ్ కుమార్, పద్మ సాయి శ్రీలు మొక్కలు నాటారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అంతేకాకుండా వాటిని పరిరక్షించాలని, అప్పుడే పర్యావరణం బాగుంటుందన్నారు.

**- కోర్టు ఆవరణలో మెగా హెల్త్ క్యాంపు...**

కోర్టు ఆవరణలో న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, ఉద్యోగులకు డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు, డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, డాక్టర్ శైలజలు న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి పలు ఆరోగ్య సలహాలు, సూచనలు అందించారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి రాకముందే జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్ బి. కిరణ్, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతికి తరలి రావాలి.

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ పిలుపు**

**సూర్య గంభీరావుపేట**

భారత ఉక్కుమనిషి జాతీయ ఐక్యతకు నాయకత్వం వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతికి మండల నాయకులందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఈనెల 31న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి స్థానిక బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజీదుస్సేన్ నాయకులు మోహన్ విద్య నర్సింలు మహేష్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ నర్సింలు శ్రీనివాస్ చారి స్వామి భాస్కర్ నాయక్ స్వామి రాజేష్ నవీన్ హరీష్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నార



## జేఎన్టీయూ లో ఇ-వేస్ట్ పై హరితాన్ హ్యాకథాన్ కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ సహకారంతో మంథని జేఎన్టీయూ ఇంజ నీరింగ్ కళాశాలలో ఈ నెల 30వ తేదీన ఇ వేస్ట్ పై హరితాన్ హ్యాక థాన్ నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్స్ పాల్ బి.విష్ణువర్ధన్, క్లబ్ ఇంచార్జి ఎం.ఉదయ్ కుమార్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఇ-వేస్ట్ పై విధ్యార్థుల నుంచి ఇన్నోవేటివ్ ఐడియాలు తెలుసుకునేందుకు హ్యాకథాన్ నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా పాడై పోయిన టివిలు, ల్యాప్టాప్, కంప్యూటర్లు, మోబైల్స్ లాంటివి చెత్త బుట్టలో వేయడం వల్ల ఇవి భూమికి చేటు చేస్తున్నాయన్నారు. వాటిని మళ్లీ రీసైక్లింగ్ చేసి ఎలా ఉపయోగించు కోవాలనే దీనిపై విద్యార్థుల ఆలోచనలు తెలుసుకునేందుకు సెమినార్ జరుగుతుందన్నారు. కొన్ని దేశాల్లో వీటి ద్వారా చక్కటి ధృడమైన రోడ్లు వేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇలాంటి ఆలోచనలు వెలికి తీయడానికి ఉపయోగపడే సెమినార్ లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. న్యాయనిర్ణేతలుగా ప్రొఫెసర్ సిహెచ్. శ్రీధర్ రెడ్డి,ఎస్.ప్రవీణ్ కుమార్ వ్యవహరిస్తారన్నారు. ప్రథమ బహుమతికి 5 వేలు, ద్వితీయ 3 వేలు, తృతీయకు వేయి రూపాయలతో పాటు ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ ఇస్తున్నామన్నారు.

## పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీలో సభ్యునిగా లక్ష్మీనారాయణ

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని లింగాపూర్ గ్రామ పరిధిలో తెనుగుపల్లి ఎంపిపిఎస్ పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయు నిగా పని చేస్తున్న వేముల లక్ష్మీనారాయణ (విఎల్ఎన్) రాష్ట్ర స్థాయిలో గౌరవనీయ పదవి దక్కించుకున్నారు. ఉపాధ్యాయ సంఘ సేవలో చూపిన కృషిని గుర్తిస్తూ రాష్ట్ర పిఆర్టీయుటిఎస్ సంఘం ఆయనను రాష్ట్ర సోషల్ మీడియా కమిటి సభ్యునిగా నియమించింది. ప్రస్తుతం ఆయన పిఆర్టియు కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ నియామకంలో రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అయిలేని కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి జైపాల్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించారు. రాష్ట్ర స్థాయి కమిటీలో చోటు కల్పించినందుకు అందరికి వేముల లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టీటియుఎస్ శంకరపట్నం మండల శాఖ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలయిక

**సూర్య, వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల కలికోట సూరమ్మ రిజర్వాయర్ కుడి ఎడమ కాలువ నిర్మాణ భూ సేకరణ 35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడంపై ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపిన విషయం విదితమే. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి సైతం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులపై ఉప ముఖ్యమంత్రికి వివరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులకు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- సారంగాపూర్ తహసిల్దార్ వహీదుద్దీన్**

**సూర్య సారంగాపూర్**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా సెంటర్ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సారంగాపూర్ మండల తహసీల్దార్ వహీదుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం సారంగాపూర్ మండలంలోని కోనాపూర్,పెంబట్ల గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో తగిన జాగ్రత్తలు వహించాలని రైతులకు సూచించారు.రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని రైతులకు సూచించారు.రైతులు తేమ శాతం వచ్చకనే ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనాపూర్ సింగిల్ విండో చైర్మన్ గురునాథం మల్లారెడ్డి,మండల రెవిన్యూ పరిశీలకులు వెంకటేశం,నాయకులు కోల శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.



# కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని కోర్టు సముదాయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం బుధవారం న్యాయమూర్తులు పిబి. కిరణ్ కుమార్, పద్మ సాయి శ్రీలు మొక్కలు నాటారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అంతేకాకుండా వాటిని పరిరక్షించాలని, అప్పుడే పర్యావరణం బాగుంటుందన్నారు.



**- కోర్టు ఆవరణలో మెగా హెల్త్ క్యాంపు...**

కోర్టు ఆవరణలో న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, ఉద్యోగులకు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు, డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, డాక్టర్ శైలజలు న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి పలు ఆరోగ్య సలహాలు, సూచనలు అందించారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి రాకముందే జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్ బి.కిరణ్, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది,కక్షిదారులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- సింగిల్ విండో చైర్మన్ కొండల్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో కోతకు వచ్చిన వరి, పత్తి తదితర పంటలకు ఎంతో నష్టం వాటిల్లుతుందని, ఎకరాకు 40 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నికోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అకాల వర్షాలతో కోతకు వచ్చిన వరి పంటలు, గింజలు నేలరాలి రైతులు తీవ్ర ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. కొంత మంది రైతులు కోసిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లి కుప్పలు పోయగా సకాలంలో కొనుగోలు జరగకపోవడంతో వర్షానికి తడిసి ధాన్యం ముద్ద అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులను ఆదుకునేందుకు తక్షణమే తగిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఉచితంగా టార్పలిన్ కవర్లు ఇచ్చి కోసి ఆరబెట్టిన ధాన్యం తడవకుండా రక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## బకాయిల భారం నుండి విద్యార్థులను ఆదుకోవాలి

**- ఏఐఎస్ఎఫ్**

**సూర్య, జగిత్యాల అర్బన్**





పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8500 కోట్లు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ పేద విద్యార్థులను ఆదుకోవాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వివిధ షాపులలో దుకాణంలో భిక్షటన చేయడం జరిగింది.గత మూడు 4 సంవత్సరాల నుంచి విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు అందించడంలో గతంలో బిఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుందని చదువులు పూర్తి అయిన సర్టిఫికెట్లు పొందాలంటే పెండింగ్ బకాయిలు చెల్లించి తమ సర్టిఫికెట్లను తీసుకువెళ్లాలని విద్యార్థులకు ప్రవేట్ ప్రభుత్వ విద్య సంస్థల యాజమాన్యాలు చెప్పడంతో పేద విద్యార్థులు అయ్యోమాయనకి గురవుతున్నారు. పై చదువులు చదవాలంటే చదువులు సాగేదెట్లా ఒకవైపు బి.ఎ.స్ పాఠశాలలో అనుమతించక పోవడంతో ఇప్పటికే ఎస్సీ ఎస్టీ విద్యార్థులు జగిత్యాలలో రోడ్డు ఎక్కిన వైనం ప్రభుత్వానికి కనబడడం లేదా ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది కానీ ప్రభుత్వం ఇప్పటికీ దీనిపై విద్యా సంస్థలకు ఎటువంటి మార్గదర్శకాలు విడుదల చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ పట్టణ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు గణేష్ రేవంత్ షకీబ్ సోహెల్ సమితి నాయకులు చరణ్ మణిదీప్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

**- సూపరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేశ్‌బాబు**

**సూర్య, కరీంనగర్**





మొంథా తుపాను ప్రభావంతో కుండపోత వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేశ్‌బాబు హెచ్చరించారు. వినియోగదారులందరూ అత్యంత అప్రమత్తతతో ఉండి అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్ భద్రత కోసం సూచనలు చేశారు.వర్షం సమయంలో లేదా తడి ప్రదేశాల్లో తడిగా ఉన్న చేతులతో స్విచ్‌లు, ప్లగ్‌లు, వైర్లు తాకకండి.తెగిపోయిన విద్యుత్ తీగలు కనబడితే వాటి దగ్గరికి వెళ్లకుండా, వెంటనే లైన్‌మన్ లేదా 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వండి. తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగల కింద వాహనాలు నడపకండి, పశువులను తీసుకెళ్లకండి.పిల్లలను విద్యుత్ పరికరాల దగ్గర ఆడనీయవద్దు. పొలాల్లో లేదా బోర్‌వెల్ వద్ద తడి నేలపై నిలబడి మోటార్ స్విచ్‌లు ఆన్/ఆఫ్ చేయకండి.తడిసిన విద్యుత్ పరికరాలను ఉపయోగించకండి.బీవరద నీటిలో మునిగిన పరికరాలను తాకకండి. విద్యుత్ భద్రత పట్ల ప్రతి వినియోగదారుడు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో అలసత్వం చూపించవద్దు

**- డిజిఎం పి. అరవింద్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో అలసత్వం చూపించవద్దని ఆర్జీ–2 పర్సనల్ డిజిఎం పి.అరవింద్ రావు అన్నారు. బుధవారం ఆర్జీ–2 ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో పర్సనల్ డిజిఎం పి.అరవింద్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఉద్యోగుల టెర్మినల్ బెనిఫిట్స్ సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే సి.పి.ఆర్.ఎం.ఎస్ మెడికల్ కార్డ్స్ ఉద్యోగ విరమణ చేసిన రోజునే అందించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గెర్జాజు పై నూతనంగా విడుదలైన సర్క్యులర్ గురించి సంక్షేమాధికారులకు వివరించారు. డిపెండెంట్ ఉద్యోగాలు, కోర్టు కేసులు, ఉద్యోగుల ప్రమోషన్స్ మొదలగు అంశాల గురించి అంశాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డివైపిఎంలు వేణు గోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్. సాధన్, సంక్షేమాధికారులు సాయి క్రిష్ణ, అజీజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో రైతుల ఆందోళన

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలు రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశాయి. మొంథా తుఫాన్ ప్రభావంతో బుధవారం వేకువజాము నుంచి నిరంతరంగా వర్షం కురుస్తుండటంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చేతికి వచ్చిన పంట తడిసి రైతులు నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యంగా మొలంగూర్ శివారులో రైతులు ఆరబోసిన ధాన్యం వర్షంలో తడవడంతో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు రైతులు టార్పాలిన్ కవర్లు కప్పి రాత్రింబగళ్లు శ్రమిస్తున్నారు. కానీ వర్షం ఆగకపోవడంతో కష్టాలు మరింత పెరుగుతున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరి, పత్తి పంటలు కూడా నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాడికల్ ఐకేపి కేంద్రంలో ధాన్యం చుట్టూ నీరు నిలిచిపోయి నాణ్యత కోల్పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.పంట తడవడంతో రాబడి తగ్గిపోతుందనే భయం రైతులలో నెలకొంది. అకాల వర్షాల కారణంగా ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం సహాయం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎమ్మెల్సీలను కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు

**సూర్య, శంకరపట్నం**



కరీంనగర్‌లో జరిగిన 'దిశ' కార్యక్రమం సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి లను శంకరపట్నం మండల బిజెపి అధ్యక్షుడు వినుగుల అనిల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, క్రీడా సౌకర్యాలు, గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబ్స్, ఓపెన్ జిమ్‌లు వంటి అంశాల పై సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయాలని, ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌లు, గ్రంథాలయాలు, పీఈటీ ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం క్రీడాసామగ్రి, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు అవసరమని సూచించారు. కాగా అనిల్ ప్రస్తావించిన అంశాలన్నింటిని ఎమ్మెల్సీలు సానుకూలంగా స్వీకరించి, అవసరమైన నిధులు అందిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.


## అకాల వర్షాలతో రైతుల ఆందోళన

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలు రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశాయి. మొంథా తుఫాన్ ప్రభావంతో బుధవారం వేకువజాము నుంచి నిరంతరంగా వర్షం కురుస్తుండ టంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చేతికి వచ్చిన పంట తడిసి రైతులు నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యంగా మొలంగూర్ శివారు లో రైతులు ఆరబోసిన ధాన్యం వర్షంలో తడవడంతో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు రైతులు టార్పాలిన్ కవర్లు కప్పి రాత్రింబగళ్లు శ్రమిస్తున్నారు. కానీ వర్షం ఆగకపో వడంతో కష్టాలు మరింత పెరుగుతున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరి, పత్తి పంటలు కూడా నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాడికల్ ఐకేపి కేంద్రంలో ధాన్యం చుట్టూ నీరు నిలిచిపోయి నాణ్యత కోల్పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట తడవడంతో రాబడి తగ్గిపోతుందనే భయం రైతుల లో నెలకొంది. అకాల వర్షాల కారణంగా ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం సహాయం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.


## మానేరు వాగు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ తిరుపతి**

**సూర్య, వీణవంక**

తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దిగువ మానేరు ఆనకట్ట ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల వరద నీరు, మిడ్ మానేరు నుండి వస్తున్న వరద నీరు దిగువ మానేరులోకి చేరడంతో క్రమంగా నీటి మట్టం పెరిగి గరిష్ట స్థాయికి చేరుకొన్నందున నేడు స్పిల్ వే గేట్లు దిగువకు ఎత్తివేసినందున నీటి ప్రవాహం కొనసాగుతునందున మానేరు నదికి వెళ్లకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఆవుల తిరుపతి బుధవారం కోరారు. ఈ సందర్భంగా పశువుల కాపర్లు, గొర్ల కాపర్లు, చేపలు పట్టేవారు, రైతులు, ఇసుక ట్రాక్టర్ల యజమానులు, సామాన్య జనం మానేరు వాగుతో పాటు చెరువులు, కుంటల వద్దకు వెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు. పాత గృహాల్లో ఉండే వారు వేరే చోట ఉండాలని, ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన మాకు సమాచారం అందించాలని, మానేరు నది వరద, తుఫాన్ ఉన్నన్ని రోజులు ఈ హెచ్చరికలు కొనసాగుతాయని ఎస్ఐ వివరించారు.

# మూడు సంవత్సరాలుగా... నత్త నడకన ఆర్జీ-3 లో
# 22 మెగావాట్ల సోలార్ ప్లాంట్ పనులు

## - చేతులెత్తేసిన జెన్ సోల్ కంపెనీ టెండర్లు రద్దు...? - సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు ఎగవేత...

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ లో 22 మెగావాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణం పనులలో జెన్ సోల్ కంపెనీ చేతులెత్తేసింది. అక్టోబర్-2022 లో ఈ ప్లాంట్ నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. 105 ఎకరాలలో రూ.126 కోట్లతో 22 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం చేస్తున్నారు. ఓసీపీ-1 డంప్ యార్డ్ పై సోలార్ ప్లాంట్ పనులు జరుగుతున్న క్రమంలో గుజరాత్ కు చెందిన ఈ కాంట్రాక్టర్ పలు సమస్యలలో ఇరుక్కుని పనులు వదిలివేసినట్లు తెలిసింది. డిసెంబర్-2023 లో ప్రారంభించవల్సిన ఈ ప్లాంట్ మూడు సంవత్సరాలు దాటిన పనుల్లో పురోగతి లేదు. రూ.126 కోట్ల పనులలో సుమారు రూ.108



కోట్ల పనులు పూర్తి అయినట్లు తెలిసింది. ఈ సంవత్సరం ఏప్రిల్ లో సదరు గుజరాత్ కంపెనీ చేతులెత్తేసింది. పలువురు సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదని తెలిసింది. కాగా ఇప్పటి వరకు సుమారు రూ.108 కోట్ల పనులు పూర్తి అయినట్లు తెలిసింది. పవర్ ప్లాంట్ నిర్మాణం ఆగిపోవడంతో జెన్ సోల్ కంపెనీ తో జాయింట్ వెంచర్ ఉన్న దయానర్ కంపెనీకి టెండర్లు అప్పగించే ప్రయత్నంలో సింగరేణి సంస్థ ఉన్నట్లు తెలిసింది. జెన్ సోల్ కంపెనీని బ్లాక్ లిస్ట్ లో వేసే ఆలోచనలో యాజమాన్యం ఉన్నట్లు సమాచారం. కాగా రెండో ప్రత్యామ్నాయం అయిన జాయింట్ కంపెనీకి పనులు అప్పగిస్తామంటే చట్ట ప్రకారంగా లా డిపార్ట్మెంట్ ఒప్పుకోనట్లు తెలిసింది . దీంతో రెండోసారి టెండర్లు పిలిచేందుకు యజమాన్యం ముందుకు వచ్చినట్లు సమాచారం. రెండోసారి టెండర్ల లో పాల్గొనే కాంట్రాక్టర్లు తమ లాభాలను చూసుకొని టెండర్లలో పాల్గొంటారు. ఇది సాధ్యమయ్యే విధంగా కానరావడం లేదు.

## సింగరేణి క్రీడల్లో గాయపడిన అంజికి మెరుగైన చికిత్స ఏర్పాట్లు

### - క్రీడల్లో కార్మికులు జాగ్రత్తలు పాటించాలి
### - ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి వ్యాప్తంగా జరుగుతున్న క్రీడల్లో భాగంగా ఆర్జీ-3 ఏరియా స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జవ్వాజి అంజి కబడ్డీ ఆడుతుండగా ప్రమాదవశాత్తు కాలు విరగడం జరిగింది. వెంటనే ఆయనను గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ఈ విషయం తెలిసిన వెంటనే ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి సీఎంఓ తో మాట్లాడి అంజి కి మెరుగైన చికిత్స అందించేందుకు కరీంనగర్లోని ప్రైవేట్ హాస్పిటల్కి రిఫరల్ చేయించారు. కరీంనగర్ కి వెళ్లి అంజి ని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని తెలిపి మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కలిసి మాట్లాడటం జరిగింది. మెరుగైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్మికులు క్రీడల్లో పాల్గొనేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, యాజమాన్యం కూడా ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పరామర్శించిన వారిలో ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి, జిఎం కమిటీ సభ్యుడు ఎల్లంకి రామారావు, బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీను, పాల్గొన్నారు.

## వాకర్ ఇంటర్నేషనల్ 304 జిల్లా పరిధిలోని వాకర్ సంఘాల అధ్యక్షుల మొదటి సమావేశం

**సూర్య, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**



కరీంనగర్ లోని కేక్స్ ఎన్ బేక్స్ పార్టీ హాల్లో సమావేశం నిర్వహించారు .ఎ 304 డిస్టిక్ గవర్నర్ అన్నమనేని సుధాకర్ రావు ఆధ్వర్యంలో వాకర్ ఇంటర్నేషనల్ నియమాలకు అనుగుణంగా నడవండి నడిపించండి మానవసేవే మాధవసేవ ఆరోగ్యమైన సమాజం కొరకు ప్రతి ఒక్కరు మహిళలు పెద్దలు యువకులు రోజు ఒక 45 నిమిషాలు వాకింగ్ యోగా వ్యాయామం చేయాలని అలాగే సమాజానికి కొంత సేవ చేస్తూ ప్రతి ఒక్కరితో స్నేహభావంగా కలిసి మెలిసి ఉండాలని కోరారు .ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ ఎలక్ట్ గుడిపాటి రమణారెడ్డి డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ గొట్టిముక్కల రవీందర్ డిస్టిక్ చీఫ్ కోఆర్డినేటర్ బూర జగదీశ్వర్ గౌడ్ డిప్యూటీ గవర్నర్ గడప కోటేష్ కుమార్, డిప్యూటీ గవర్నర్ మిల్కూరి సమ్మి రెడ్డి, లేక్ వాకర్స్ అధ్యక్షులు బల్మికొండ లింగన్న, మానేరు వాకర్స్ అధ్యక్షులు రేవోజు కనక చారి, శాతవాన వాకర్స్ దుర్గం ఆంజనేయులు, పి వి ఎన్ ఆర్ వాకర్స్ అధ్యక్షులు అనుమాండ్ల రఘుపతి రెడ్డి, పద్మ నగర్ బాలాజీ వాకర్స్ అధ్యక్షులు రఘునందన్ రాజు, హ్యాపీ ఫీట్ అధ్యక్షులు ప్రవీణ్, రచ్చబండ వాకర్స్ అధ్యక్షులు, నాంపల్లి నాగార్జున చారి, శ్రీ రామ వాకర్స్ అధ్యక్షులు రాజమల్లయ్య, కలెక్టరేట్ వాకర్స్ అధ్యక్షులు మొగిలోజు సత్యాచారి, అంబేద్కర్ స్టేడియం అధ్యక్షులు కన్నం శ్రీనివాస్, శివసాయి వాకర్స్ అధ్యక్షులు కిషన్ రావు గారు, చాడ రవీందర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, అంజంబాబు, విద్యాసాగర్ రెడ్డి, తదితర వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీలను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి మండల అధ్యక్షుడు

**సూర్య, శంకరపట్నం**



కరీంనగర్లో జరిగిన 'దిశ' కార్యక్రమం సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి లను శంకరపట్నం మండల బిజెపి అధ్యక్షుడు ఏనుగుల అనిల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, క్రీడా సౌకర్యాలు, గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబ్స్, ఓపెన్ జిమ్లు వంటి అంశాల పై సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయాలని, ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్లు, గ్రంథాలయాలు, పీఈటి ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం క్రీడాసామగ్రి, ఓపెన్ జిమ్లు ఏర్పాటు అవసరమని సూచించారు. కాగా అనిల్ ప్రస్తావించిన అంశాలన్నింటిని ఎమ్మెల్సీలు సానుకూలంగా స్వీకరించి, అవసరమైన నిధులు అందిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

## భూపాలపల్లి జీఎంపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

భూపాలపల్లి జీఎంపై భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ వారు చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిఎంఓఏఐ) అన్నారు. భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ వారు సింగరేణి భూపాలపల్లి ప్రాంత జనరల్ మేనేజర్ పై చేసిన ఆరోపణలను సిఎంఓఏఐ తీవ్రంగా ఖండించింది. అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్న ప్రకారం, ప్రభుత్వం అవసరాల నిమిత్తం సింగరేణి స్థావర పరిధిలోని కొన్ని భవనాలను ఇతర ప్రభుత్వ విభాగాలకు అప్పగించడం సహజమైన చర్య. ఇప్పటికే పైలట్ కాలనీ హాస్పిటల్ భవనాన్ని జిల్లా కోర్టు సముదాయంగా ఉపయోగించడానికి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అదే విధంగా, అధికారుల బంగ్లాలు ఉన్న కాలనీలోని క్వార్టర్స్ను ఖాళీ చేయించి న్యాయమూర్తుల వసతి కోసం ఇవ్వడం, బంగ్లాల్లో ఉన్న గెస్ట్ హౌస్ను మైనారిటీ పాఠశాలకు ఇవ్వడం, 70కి పైగా క్వార్టర్స్ను ప్రభుత్వ అధికారులకు ఇవ్వడం జరిగిందన్నారు. కాబట్టి బార్ అసోసియేషన్ సింగరేణి కమ్యూనిటీ హాల్ను డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్ కి ఇవ్వాలనే ప్రతిపాదన చేయడం, అంతేకాకుండా దానిపై సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం అనుచితమని అన్నారు. సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ప్రాంతీయ అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల పట్ల కట్టుబడి ఉందని, ఇలాంటి నిరాధార ఆరోపణలు సిబ్బందిలో నిరుత్సాహం కలిగించే అవకాశముందని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిఎంఓఏఐ) అన్నారు.



## రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సంస్థ చైర్మన్ రూపురెడ్డి స్నెలాబ్ సత్యనారాయణ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం గ్రామ మహిళా రైతులతో కలిసి 2019లో నాబార్డ్ సహకారంతో రైతు ఉత్పత్తి దారుల సంస్థ ను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఉప్పు కరుణాకర్, బిసవేణి రాజశేఖర్ గౌడ్, కోలాపురి హన్మంత్,వెల్మ రఘుపతి రెడ్డి,మునిగాల వజ్రమ్మ, కంది అంజయ్య, అప్పిడి లక్ష్మారెడ్డి,పడిశెట్టి భద్రయ్య, బిసవేణి వెంకటస్వామి గౌడ్, పాల్గొన్నారు, కదారి గంగరాజు, మండల లక్ష్మణ్, వెన్నం సత్యనారాయణ రెడ్డి, మెండే వెంకటి, బొడిగె శేఖర్, రాజయ్య, లక్ష్మి రాజం, చిర్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన ఎంపిడిఓలు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

గ్రూప్ -1 నియామకాలలో భాగంగా జగిత్యాల జిల్లాకు కేటాయించిన ఎంపిడిఓలు బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ నేపథ్యంలో నూతన ఎంపిడివోలను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడివో లకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రజలకు చేరవేసేను అంకితభావంతో విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో నరేష్, డిపివో మదన్ మోహన్, పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం రైతు వేదికలో తహశీల్దార్,ఎంపీడీఓ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి హాజరై లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ తాడ స్వరూప రాణి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతి దేవి,నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,బోయిని వేణుగోపాల్,పూదరి వేణుగోపాల్ గౌడ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,తేలు వెంకన్న,వంగ కనకయ్య,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, గోగురి మురారి రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్,సీనియర్ నాయకుడు గజ్జెల రాములు,సాంబారి బాబు,గూళ్ల రాజు,మధు,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా ఉండవలసిన సమయం

### - తుఫాను వల్ల తడిసి ముద్దవుతున్న ధాన్యం..
### - కరీంనగర్ మాడిశెట్టి సంతోష్ కుమార్

**సూర్య, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**

ఈ తుఫాను వల్ల కరీంనగర్ రూరల్ మండలంలో ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల వల్ల ఆరుకాలం పండించిన పంట రైతన్నకు చేతికి అందే సమయంలో ఈ తుఫాను వల్ల తీవ్రమైన నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడ్డది కావున కలెక్టర్ గారితో ఎమ్మార్వో గారితో నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వంపై ఉన్నది కావున వెంటనే ప్రభుత్వం స్పందించి అధికారులతో ప్రత్యేక సహాయ చర్యలను చేపట్టి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన తాడిపత్రిలను కబుర్లను అందుబాటులో ఉంచి సమగ్ర దర్యాప్తు చేపట్టి రైతులకు బాసటగా ఉండవలసిన సమయం ఏర్పడింది కావున ఈ ఆపత్కాల సమయంలో ఆరుకాలం కష్టపడ్డ రైతన్నలకు అండదండలుగా ఉండాలి అంటూ తెలియజేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వము తెలంగాణ రైతంగానికి బాసటగా ఉంటూ బిజెపి నాయకులు కూడా అందుబాటులో ఉండాలని తెలియజేశారు..

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అడ్రియాల గనిలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మేనేజర్ హస్తి పెంచలయ్య కు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్)ఆర్జీ-3 ఏరియా బ్రాంచ్ సెక్రటరీ రౌతు రమేష్ వినతిపత్రం అందజేశారు. పలు సమస్యలతో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ పున్నమనేని వేణుగోపాల్ రావు, ఆర్జీ-3 ఏరియా వైస్ ప్రెసిడెంట్ అరుకల ప్రసాద్, అడ్రియాల గని పిట్ కార్యదర్శి మీనుగు సంతోష్, జాడి వెంకటేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి చాట్ల వెంకటేష్, షిఫ్ట్ ఇంఛార్జిలు రాయవేణి రమేష్, భీమరి సంతోష్, హరీష్, రాజు, తిరుపతి, వెంకట సాయి, తదితరులు పాల్గొన్నారు.